కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 29, సెప్టెంబర్ 2023 16 పేజీలు

## కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర కష్టాలు



16లో...

# గంగమ్మ ఒడికి చేరుకున్న గణనాథులు

**జగిత్యాలలో ఘనంగా వినాయకుల శోభాయాత్ర**

**ఎస్పీ భాస్కర్ పర్యవేక్షణలో పోలీసుల భారీ బందోబస్తు**



2లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భక్తుల నుండి నవరాత్రులు విశేష పూజలు అందుకున్న గణనాథులకు జగిత్యాలలోని చింతకుంట చెరువు వద్ద మున్సిపల్ ద్వారా ఏర్పాట్లు చేసిన క్రేన్ల ద్వారా వినాయకులను గురువారం భక్తులు గంగమ్మ ఒడికి చేర్చి పోయిరా గణపయ్య మళ్లీ రావయ్య అంటూ ఘనంగా నిమజ్జనం చేశారు. గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండపాల వద్ద గణేష్ చేతిలో పూజలందుకున్న లడ్డులకు నిర్వాహకులు వేలం పాటలు నిర్వహించారు. మొదటి రోజు బుధవారం 264 గణపతులను నిమజ్జనం చేశారు.

## మంత్రి కేటీఆర్ పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మంత్రి కెటిఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**




2వ పేజీలో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అక్టోబర్ 1న రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గోదావరిఖనిలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పరిశీలించారు.

## వినాయక నిమజ్జనంలో.. అపశృతులు

**ఇరువురికి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం**

**అర్ధరాత్రి లాఠిచార్జీ చేసిన పోలీసులు**



2లో...

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భక్తిశ్రద్ధలతో నవరాత్రులు వేలాది గణనాథుల విగ్రహాలను గ్రామాలలో, పట్టణాలలో పూజించి, నిమజ్జనోత్సవానికి బుధవారం సాయంత్రం బయలుదేరిన ఉత్సాహం కల్గిన యువకులు తెల్లవార్లు డిజె సౌండ్ సిస్టాలతో ఆడుతూ, పాడుతూ కార్యక్రమాలు సంతోషంగా జరిపినప్పటికి హుజురాబాద్ పట్టణంలో, జమ్మికుంట పట్టణంలో పలు చోట్ల అపశృతులు చోటు చేసుకున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే హుజురాబాద్ పట్టణంలో రాత్రి 11గంటల వరకు ఉత్సవ విగ్రహాలు మేళాతాళాలతో పోలీస్ నియమ నిబంధనల మేరకే బయలుదేరాయి.

## జిడికె 2వ ఇంక్లయిన్ మోరీని సందర్శించిన జిఎం



16లో...

# గంగమ్మ ఒడికి చేరుకున్న గణనాథులు





మొదటి పేజి తురువాయి..

జగిత్యాల పట్టణంలోని వాడ,వాడల నుండి అందంగా అలంకరించిన వాహనాల ద్వారా వినాయకుల శోభాయాత్ర పాతబస్టాండ్,తహశీల్ చౌరస్తా, టవర్ సర్కిల్ మీదుగా చింతకుంట చెరువు వద్దకు చేరుకోగా అక్కడ ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా భక్తుల కోలాహలం మధ్య నిమజ్జనం చేశారు.నిమజ్జనం సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ నేతృత్వంలో జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి పర్యవేక్షణలో సిఐలు,ఎస్సైలు,పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేశారు.చింతకుంట చెరువుతో పాటు జగిత్యాల చుట్టూ పక్క ప్రాంతాల్లోని చెరువుల్లో వినాయకులను గురువారం రెండో రోజు సుమారు 600 పైనే వినాయకులను నిమజ్జనం చేశారు.జగిత్యాల పట్టణంతో పాటు మున్సిపల్ పట్టణాల్లో జిల్లా వ్యాప్తంగా వినాయకుల శోభయాత్ర భక్తుల వివిధ వేషాదారణులు,డప్పు,చప్పుల్లా మధ్య ఘనంగా నిర్వహించి భక్తి,శ్రద్దలతో చివరిసారి పూజలుచేసి జైభోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ భక్తులు చెరువుల్లో నిమజ్జనం చేశారు.తదితరులు గణపతికి చివరి పూజలు చేసి అందరినీ చల్లంగా చూడాలని వేడుకున్నారు. గోల్డెన్‌యూత్ ఏర్పాటు చేసిన 40 అడుగుల బంగారు గణపతిని దర్శించుకునేందుకు భక్తుల రద్దిపెరిగింది.పట్టణంలోని బట్టివాడ, భాగ్యనగర్, విద్యానగర్, కృష్ణానగర్, పోచమ్మవాడ, బ్రహ్మణీవాడ, మార్కాండేయ గుడి గాంధీనగర్, తదితర ప్రాంతాల గణపతులకు మండపాల్లో చివరి పూజ నిర్వహించి ప్రసాద వితరణ గావించి వినాయకుల శోభయాత్ర ప్రారంభించగా పిల్లలు, పెద్దలు నృత్యాలతో ఆడుతూ,పాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో అర్థరాత్రి వరకు ప్రశాంతంగా నిమజ్జనం చేశారు.నిమజ్జనం సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్,అన్నపూర్ణ చౌరస్తా,టవర్ సర్కిల్,పాత బస్టాండ్,తీన్‌ఖనీ చౌరస్తాతో పాటు తదితర ప్రాంతాల్లో టౌన్,రూరల్,మల్యాల సిఐ నటేష్‌లు,అరిఫ్‌ఖాన్,కోటేశ్వర్,ఎస్సైలు సధాకర్,రహీం,చిరంజీవి,సతీష్,సందీప్,అశోక్,ఎఎస్సైలు చంద్రశేఖర్, వేణు, కరుణాకర్,చంద్రయ్య,రవీంధర్,పోలీస్,మహిళా పోలీసులు,హోంగార్డులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టగా భక్తులు ప్రశాంతంగా నిమజ్జనం చేశారు.ఎస్పీ భాస్కర్ గణపతుల శోభయాత్రను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తగు సూచనలు చేశారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ అనిల్,కౌన్సిలర్లు కూసరి అనిల్,బద్దం లత,పద్మ,ధర్మరాజు,కప్పల శ్రీకాంత్,నవీన్,నారాయణరెడ్డి,సర్పంచులు తాటిపర్తి శోభారాణి,స్వప్న, మహేశ్వర్‌రావు, ఇతర రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొని గణపతికి పూజలు చేశారు.





# మంత్రి కేటీఆర్ పర్యటనకు కట్టుద్టిమైన ఏర్పాట్లు

మొదటి పేజి తురువాయి..



రామగుండం నియోజక వర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వివరిస్తూ దశాబ్ధి ప్రగతి సభలటో రాష్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ పాల్గొని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని, అదే సమయంలో వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ ఉంటుందని తెలిపారు. మంత్రి పర్యటన నేపథ్యంలో నిర్వహించే సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, లబ్ధిదారుల సీటింగ్, స్టేజీపై వివిధ ప్రజాప్రతినిధుల సీటింగ్, స్టేజ్ డెకరేషన్, వివిధ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో రామగుండం ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని వివరించేందుకు మంత్రి కెటిఆర్ అక్టోబర్ 1న దశాబ్ధి ప్రగతి సభకు వస్తున్నారని, రాబోయే రోజులలో రామగుండం ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను సైతం మంత్రి కెటిఆర్ వివరిస్తారని, అలాగే ఐటి, ఇండస్ట్రీయల్ పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కుర్జు కమ్మి భూముల సమస్యకు పరిష్కారం చూపామని, వాటి పట్టాల పంపిణీ, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 76, 58, 59 కింద పట్టాల పంపిణీ, బిసి, మైనారిటీ చెక్కుల పంపిణీ, దివ్యాంగులకు పెన్షన్ ప్రొసిడింగ్స్ పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రామగుండం పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు, వైద్య కళాశాల, సబ్ రిజిస్ట్రార్, సీనియర్ సివిల్ జడ్జీ కోరు ఏర్పాటు చేసిందని తెలిపారు. మంత్రి కెటిఆర్ పాల్గొనే సభకు రామగుండం ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నాగేశ్వర రావు, రామగుండం తహాశీల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## రామగుండంలో రాజకీయ ప్రకంపనలు?

**- స్పీడుగా మారుతున్న జాతీయ స్థాయిలో పరిణామాలు**

**- డైరెక్ట్ ఢిల్లీ లెవల్‌లో లాబీయింగ్**

**- జాతీయ నేతతో కొలిక్కి రాని సయోధ్య?**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. జాతీయ స్థాయి రాజకీయ పార్టీలలో ఈ హఠాత్తు పరిణామాలు స్థానిక రాజకీయ నాయకులను కుదిరి వేస్తున్నాయి. ఇంత కాలంగా ఆ జాతీయ పార్టీతో అంటి సొంటనట్టున్న సదరు నాయకులు మరో జాతీయ ప్రముఖ రాజకీయ పార్టీలో ప్రధాన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ రాజకీయ పార్టీ అభ్యర్థిగా రామగుండం ఎమ్మెల్యేగా బరిలో ఉంటానని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. మరి రాజకీయ నాయకులకు ఏ క్షణాణ ఏ విధమైన సలహాలు, సూచనలు వస్తాయో ఈ ఊహించని రాజకీయ సలహా ఏ వైపు నుంచి వచ్చిందో కానీ ఈ లాబీయింగ్ డైరెక్ట్‌గా ఢిల్లీ లెవల్ స్థాయి నాయకులతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే సదరు నాయకున్ని జిల్లాకు అత్యంత ముఖ్యమైన నాయకులు, మాజీ మంత్రి జాతీయ స్థాయి నాయకులను కలవాలని సూచించగా, ఈ రామగుండం నాయకులు ఆ అగ్రనాయకున్ని సంప్రదింపులు జరపడానికి సందిగ్ధంలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయం రామగుండంలో ఉప్పెనలా వ్యాపించింది. సదరు పార్టీ మిత్రులు కూడా ఒకరి చెవిలో ఒకరు ఊదుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రామగుండం నియోజక వర్గ స్థాయిలో వ్యాపించిన ఈ పిడుగు లాంటి వార్త సంబంధిత నాయకులకు కూడా తెలిసే ఉంటుందని పలువురు భావిస్తున్నారు. అయితే సదరు నాయకుడు కూడా ఈ ప్రాంతంలో బలమైన శక్తివంతమైన నాయకులుగా ఎదగడంతోపాటు ఈ సారి గెలుపు కూడా తనదేనని తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. భవిష్యత్ రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయో గానీ ప్రస్తుతం ఈ రాజకీయ నాయకునికే గ్రాఫ్ పెరిగిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రాజకీయాలు ఏ నిమిషానికి ఎటు తిరుతాయోనని రాజకీయ పరిశీలకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# వినాయక నిమజ్జనంలో.. అపశృతులు

మొదటి పేజి తురువాయి..

ఆర్ధరాత్రి అయ్యేసరికి నిర్వహాకులలో యువకులు కొంత మంది శృతిమించిన పద్దతులు అవలంభించడంతో హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన మణిదీప్ అనే యువకుడు, మరోకరు ద్విచక్ర వాహనంపై అతివేగంతో వెళ్లి విద్యానగర్ కాలనీలో అదుపుతప్పి రోడ్డు వైపున ఉన్న భవనం మెట్ల కిందికి దూసుకువెళ్లి గోడను ఢీ కొట్టడతో తీవ్ర గాయాలపాలైయ్యారు. ఇరువురిని వెంటనే ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రకి తరలించగా, మణిదీప్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో, హుటాహుటిన వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తలరించారు. మరో యువకుడు హుజురాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. హుజురాబాద్ సూపర్‌బజార్ రూట్‌లో వినాయక విగ్రహం ముందు వాహనంలో వెళ్తుండగా, వెనుకాల ఆటో ట్రాలీలో జనరేటర్ అమర్చిన వాహనంలో నిమజ్జనానికి వెళ్తుండగా అదుపుతప్పి బోర్లా పడడంతో పలువురికి స్వల్పంగా గాయాలు అయ్యాయి. ఇది ఇలా ఉండగా, హుజురాబాద్ తెనుగువాడలో వి గ్రహాల ఊరేగింపులో రాత్రి తెల్లవారే సమయం వస్తున్నప్పటికి ఉత్సాహవంతులైన యువకులు ఇంకా డ్యాన్సులు చేస్తుంటే పోలీసులు పలుమార్లు హెచ్చరించిన వినకపోవడంతో వారిపై





పోలీసులు లాఠీచార్జ్ చేసారు. ఈ సంఘటన స్వల్ప ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసినట్లు కాలనీవాసులు తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా జమ్మికుంటలో బుధవారం సాయంత్రం అతిపెద్ద వినాయక విగ్రహాన్ని డిసిఎం వ్యాన్‌లో ఎక్కించగా, మార్గమద్యంలో ఆ వ్యాన్ చేడిపోవడంతో తెల్లవార్లు వాహానంలోనే విగ్రహం ఉండిపోయింది. మరునాడు గురువారం ఉదయం డిసిఎం వ్యాన్ నుండి ట్రాక్టర్‌లోకి దించే సమయంలో చిన్న అపశృతి జరిగి విగ్రహం ద్వంసం అయింది. దీనితో నిర్వాహకులకు వాహాన డ్రైవర్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ప్రజా ప్రతినిధులు, పోలీసులు జోక్యం చేసుకుని, సద్దుమనగ చేసారు. నిమజ్జనం సందర్భంగా హుజురాబాద్ డివిజన్ పరిధిలో తెలంగాణ ప్రభుత వ్వం బ్రాండీ షాపులు, బార్లను మూసివేయాలని ఆధేశించినప్పటికి, నిర్వాహకులు ముందట తాళాలు వేసి, వెనుకాల తెరిసారు. దీనితో మద్యం ఇటు బజార్‌లోను, అటు బెల్ట్‌షాపులలోను అమ్మకాలు జరపడం మూలంగానే ఈ అపశృతులు చోటు చేసుకున్నాయని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. మద్యం అమ్మకాలపై సీవిల్ పోలీసులు, ఎక్సైజ్ పోలీసుల ఊదాసిన వైఖరి విచ్చలవిడి అమ్మకాలకు దారితీసిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కాగజ్‌నగర్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ఆయా వార్డుల్లో ప్రతిష్టించిన వినాయకుడికి తొమ్మి రోజుల పాటు పూజలు చేసి గురువారం నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణనాథులను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. పట్టణంలోని ఆయా కాలనీల్లో వివిధ ఆలయాలతోపాటు మండపాలలో కొలువుదీరిన వినాయకుడికి ప్రత్యేక పూజల అనంతరం నిమజ్జనానికి తరలించారు. ప్రత్యేక వాహనాలను అలంకరణ చేశారు. నిమజ్జనం సందర్భంగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ ప్రజలు ఒక సందేశం ఇస్తూ ఏర్పాటు చేసే వినాయకుడికి ప్రతీ యేడా ప్రతిష్టించడం ఆనవాయితీ. ఏ ఏడాది సైతం పలు రకాల విభిన్న ఆకృతుల్లో వినూత్నంగా మండపాలలో మట్టి గణనాథులను ప్రతిష్టించారు. నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట పోటీ పోటీగా కొనసాగించి ఆయా వాహనాలను ప్రత్యేకంగా అలంకరించి గణేష్ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి ఆటా పాటా భజనలతో నృత్యాలతో పట్టణ వీధుల గుండా ఊరేగిస్తూ పెద్దవాగులో నిమజ్జనం చేశారు. పట్టణంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు పాల్గొని గణనాథుడికి కొబ్బరి కాయ హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, సిరా ప్రసాదం పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు



కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గిరీష్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్, సీఐలు, ఎస్ఐలు, బందోబస్తు చేపట్టారు. జిల్లా అడిషన్ ఎస్పి అచ్చేశ్వర్‌రావు పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

## మద్యం మత్తులో పురుగుల మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య

జూలపల్లి, ప్రభాతవార్త :



పురుగుల మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య, ఈ మేరకు జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన తోటపల్లి సంతోష్ తండ్రి మల్లయ్య 32 సంవత్సరాలు చాకలి అనునతడు జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున టిఫిన్ సెంటర్ నందు గత 15 రోజుల నుండి పనిచేస్తున్నాడు. అతనికి వివాహం అయ్యింది. ఒక కొడుకు సంతానం కలదు. అయితే అతనికి మద్యం త్రాగడం అలవాటు ఉంది. ప్రతి రోజు మద్యం తాగి ఇంటికి వస్తుంటాడు. నిన్న అనగా 27.09.2023 రోజున గణేష్ నిమజ్జనం సందర్భంగా బాగా మద్యం తాగి సొలుగుతూ ఇంటికి వెళ్ళగా కుటుంబ సభ్యులు అతన్ని ఇంతలా మద్యం తాగితే ఎలా అని మందలించినందుకు అట్టి మద్యం మత్తులో క్షణికావేశంలో దగ్గర్లో ఉండే తన చెల్లెలు శ్రీలత యొక్క ఇంటికి వెళ్లి 5 గంటల సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు త్రాగగా వెంటనే చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినారు. కానీ అప్పటికే చనిపోయినాడు అని డాక్టర్లు చెప్పినారని మృతుడి యొక్క భార్య అయిన తోటపల్లి కవిత 28 సంవత్సరాలు అను ఆమె ఇచ్చిన దరఖాస్తు మేరకు కసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని అని ఎ.వెంకట కృష్ణ, ఎస్ఐ జూలపల్లి తెలిపారు.

## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక శోభాయాత్రకు విచ్చేస్తున్న గణనాథులకు స్వాగతం పలుకుతూ ముందుగా గణనాథుడికి పూజలు చేసి అనంతరం శోభయాత్రకు విచ్చేస్తున్న భక్తులకు ప్రసాద వితరణ గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, కమిటి సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా అధ్యక్షుడు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయ, ఓబీసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ శివగౌడ్, రాజేందర్ జంజోడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల డిక్లరేషన్ అక్టోబర్ 1న ప్రకటన

ఓదెల, ప్రభాత వార్త:




ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసి ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారుల కోసం అక్టోబర్ 1న ఆదివారం ఉద్యమకారుల డిక్లరేషన్ ప్రకటన హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నాయకత్వంలో ప్రకటించబోతున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తెలిపారు. గురువారం ఓదెల మండల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యమకారుడు డిక్లరేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ తల్లిని ఢిల్లీ దాకా ఎన్నో ఉద్యమాలు చేసి ఆర్థికంగా అన్ని రకాలుగా నష్టపోయిన ఉద్యమకారులు నేడు చాలా బాధలు అనుభవిస్తున్నారని, రాష్ట్రం వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్న తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ రథసారధి సిఎం కేసీఆర్ వెంటనే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట వెంకట రెడ్డి, తొట్ల రాములు, పలకల కరుణాకర్ రెడ్డి, ఆలుగుపల్లి రవీందర్ రెడ్డి, పిట్టల తిరుపతి, అమ్ములు శంకర్, పంజాల తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి

వాంకిడి, ప్రభాతవార్త :

బ్రిటీష్ ప్రభుత్వం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన విప్లవ వీరుడు షహీద్ భగత్ సింగ్ అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) వాంకిడి మండల కార్యదర్శి వడ్లూరి శ్రీకాంత్ అన్నారు. భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత తమ వాక్ స్వతంత్రం, హక్కులు, ఉద్యోగాలు, ఉపాధి కోసం పోరాడాలి అని పిలుపునిచ్చారు. యువత రాజకీయ పార్టీల మాయలో పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. ఉజ్వల భారత దేశ భవిష్యత్తు కోసం కళలు కవి, కులం మత్తులో మునగకుండా మా దేహం ముక్కలైన దేశం ముక్కలు కానివ్వం అన్న భగత్ సింగ్‌లా పోరాడాలని అన్నారు. వాంకిడి మండల కార్యదర్శి వడ్లూరి శ్రీకాంత్ సహాయ కార్యదర్శి ఇగురపు సునిల్, ఇగురపు అవినాష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పోలీసుల అదుపులో హత్య నిందితుడు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఈ నెల 14వ తేదీన వివాహేతర సంబంధంతో పడిగెల నరేష్ అనే యువకుడిని దారుణంగా హత్య చేసిన మొదటి నిందితుడు కొండూరి మల్లేశం అలియాస్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నరేష్‌ను హత్య చేసి, అదే రోజు దుబాయ్‌కి పారిపోగా, ఈ హత్యను పోలీసులు సీరియస్‌గా తీసుకొని, మల్యాల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ద్వారా మల్లేశంను ఇండియాకు రప్పించారు. దీంతో చందుర్తి పోలీసులు మల్లేశంను అహ్మదాబాద్‌లో అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ హత్యలో రెండవ నిందితుడిని ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు.

## నర్సింగాపూర్‌లో దొంగతనం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో గురువారం దొంగతనం జరిగింది. బైరగోని దేవేంద్ర ఇంట్లో తాళం పగలగొట్టి దాదాపు 15వేల రూపాయల నగదు, 20 తులాల వెండి అపహరించారు. బైరగోని దేవేంద్ర కరీంనగర్‌లో తన కుమార్తె ఇంటికి గత 10 రోజుల క్రితం వెళ్లగా, ఎవరూ లేని సమయం చూసి, ఇంటి తాళాన్ని పగలగొట్టి, దొంగలు ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలను అపహరించారు. చందుర్తి మండలంలో ఇప్పటికే మల్యాల, గోస్కులపల్లె గ్రామాల్లో దొంగతనం జరిగింది. వరుస దొంగతనాలతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దొంగతనం జరిగిన సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి, వివరాలు సేకరించారు.

## సంచలనం సృష్టించేందుకే హత్య

- సిఐ కిరణ్ కుమార్

చందుర్తి, ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలో మంగళ వారం అర్ధరాత్రి జరిగిన హత్య సంచలనం సృష్టించేందుకే చేశాడని చందుర్తి సిఐ కిరణ్ కుమార్ తెలిపారు. హత్యకు సంబంధించిన వివరాలను గురువారం చందుర్తి సిఐ కిరణ్ కుమార్ వెల్లడించారు. చందుర్తి మండల కేంద్రంకు చెందిన మనోజ్ 17 సంవత్సరాల మైనర్ బాలుడు తాగుడుకు బానిసై జల్సాగా మారాడు. పలు దొంగతనాలు చేస్తూ నిందితునిగా మారాడు. ఇతనిపై చందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా గుండారం గ్రామానికి చెందిన పులి గంగారం స్థానిక హోటల్‌లో కార్మికునిగా పని చేస్తున్నాడు. గంగారం దొంగతానికి సంబంధించి తరుచూ మైనర్ బాలుడిని ముక్కు సూటిగా అడగటంతో కక్ష పెంచుకొని, హత్య చేసినట్లు తెలిపారు. చందుర్తి మండల కేంద్రంలో ఒక దుకాణం ముందు పడుకున్న గంగారం తలపై రాయి బాదడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మైనర్ బాలుడు దొంగతనంతోపాటు పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, ఏదో సంచలనం సృష్టించాలనే మైనర్ బాలుడు హత్య చేసినట్లు సిఐ తెలిపారు. అరెస్ట్ చేసిన బాలుడిని వరంగల్ బాల నేరస్తుల కారాగారానికి తరలించడం జరుగుతుందని అన్నారు.

## దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సిఐ కిరణ్ కుమార్

చందుర్తి, ప్రభాతవార్త.

గ్రామాల్లో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అచ్చ కిరణ్ అన్నారు. చందుర్తి సర్కిల్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ చందుర్తి సర్కిల్ పరిధిలో చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి మండలాల్లోపలు గ్రామాల ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలనిఅన్నారు. విలువైన బంగారు ఆభరణాలు ఇంట్లో ఉండేటప్పుడు ఇంటికి తాళం వేయకుండా ఇంట్లో ఒకరైనా ఉండాలని అన్నారు. గ్రామాల్లో తప్పకుండా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఒక్క సిసి కెమరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. ద్విచక్ర వాహనాలపై దొంగలు సంచరిస్తున్నారని, వారి వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యాయమని అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. గ్రామాల్లో పోలీసు బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.

# కొనసాగుతున్న ఆశావర్కర్ల నిరవధిక సమ్మె

**- ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి**

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశావర్కర్లందరికీ ఫిక్స్‌డ్ వేతనం రూ. 18వేలు ఇవ్వాలని ఆశావర్కర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పద్మ తెలిపారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆశావర్కర్లు చేపడుతున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషికాలను రూ. 18వేల పెంచి, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగభద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5లక్షలు, రిటైర్మెంట బెనిఫిట్స్ రూ. 5లక్షలు, సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింపజేయాలన్నారు. ఆశాలకు పనిబారం తగ్గించాలని, జాబ్ చార్ట్‌ను విడుదల చేయాలన్నారు. 2021జూలై నుండి డిసెంబర్ 6వరకు పీఆర్‌సీ ఎరియల్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16నెలల బకాయిలు చెల్లించాలన్నారు. 32రకాల రిజిష్టర్స్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం అందించాలని, క్వాలిటీతో కూడిన 5సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలన్నారు. ఆశాలకు ప్రసూతీ సెలవులపైన సర్క్యూలర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు జ్యోతి, మమత, రాధిక, సంజీవరాణి, రాజేశ్వరి, కావేరి, గంగాభవాని, మమత, అన్నపూర్ణలతో పాటూ పలువురు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగించే వినాయక.. సెలవికా..!

**- జన నీరాజనాల మధ్య విఘ్నేశ్వరుని నిమజ్జనం**

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్లలో 9 రోజులుగా విశేష పూజలు,





అభిషేకార్చనలు అందుకున్న వినాయకునికి ప్రజలు గురువారం వీడ్కోలు పలికారు. గౌరి సుతునికి ఘన వీడ్కోలు పలికి గణనాథుడా ఇక సెలవని స్థానిక వినాయక సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని కళాశాల మైదానికి వినాయక విగ్రహ రథాలన్ని తరలివచ్చాయి. కళాశాల మైదానమంతా డప్పు చప్పుల్లు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, భక్తుల కోలాహలతో నిండిపోయింది. ఈ శోభాయాత్ర కాలేజి గ్రౌండ్, నందీచౌక్, కార్గిల్‌చౌక్, గాంధీరోడ్, జవహార్‌రోడ్, అంబేద్కర్ రోడ్‌ల మీదుగా వినాయక సాగర్‌వరకు కొనసాగింది. ఈ క్రమంలో జన నీరాజనాలు, డప్పు చప్పుల్లు, భక్తి భజన కీర్తనలు, సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా చిందులు వేస్తూ వినాయక సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్‌లు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్, కమీషనర్ రాజేశ్వర్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





**-వినాయక రథాల విజేతలు....**

కోరుట్ల మున్సిపల్ పక్షాన నిర్వహిస్తున్న వినాయక రథాల అలంకరణలో భగత్ ఫ్రెండ్స్ యూత్ (ప్రథమ), వారాహి యూత్ (ద్వితీయ), గోడలవాడ యూత్ (తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అందమైన వినాయక విగ్రహ రథాలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అలాగే కోరుట్ల పోలీసు పక్షాన సమయానికి కళాశాలమైదానంకు వచ్చిన ఎల్లమ్మ ఆలయం వారికి ప్రోత్సహక బహుమతి ప్రత్యేకంగా అందజేశారు. అలాగే కోరుట్ల ప్రెస్ క్లబ్ పక్షాన 5గురికి బహుమతులు అందజేశారు. వినాయక నిమజ్జన సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కోరుట్ల సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మున్సిపల్ శాఖ పక్షాన భక్తులు, నిర్వాహకులకు ఇబ్బందులు కలుగకుండా కాలేజీ గ్రౌండ్, ప్రధాన కూడళ్లు, వినాయక సాగర్ వద్ద ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేశారు.



## సాగునీరుపై రైతులు ఆందోళన చెందవద్దు

**- ఎమ్మెల్యే ఎన్.దివాకర్‌రావు**

కడెం, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలోని అతిపెద్దదైన కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు సాగునీరు సరఫరా విషయంలో ఆయకట్టు పరిధిలోని రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని మంచిర్యాల ఎమ్మెల్యే ఎన్.దివాకర్‌రావు అన్నారు. గురువారం కడెం ఎంపిపి అలెగ్జాండర్, పలువురు మంచిర్యాల నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులతో కలిసి కడెం ప్రాజెక్టును ఎమ్మెల్యే దివాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవలే ప్రాజెక్టు 15వ వరదగేటు వద్ద రూపు తెగిపోయి కౌంటర్ వెయిట్ నీటిలో పడిపోవడంతో నీరు గోదావరిలోకి పోతున్న విషయమై అలాగే 15వ వరదగేటు రోప్ కాంటీవేటర్ మరమ్మత్తుల పనులపై ఆయన నీటిపారుదలశాఖ ఎస్ఈ సుశీల్ కుమార్, ఈఈ రాథోడ్ విట్టల్‌తో ఆరా తీశారు. మరమ్మత్తు పనులు వేగవంతం చేసి సాగునీరు వృదాపోకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్ మాట్లాడుతూ కడెం ప్రాజెక్టు మరమ్మత్తుల విషయం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఈఎన్‌సి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రాజెక్టు మరమ్మత్తుల సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

# కోరుట్ల వార్త



## నవచేతన సంచార పుస్తకాలయ ప్రదర్శన ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నవచేతన సంచార పుస్తకాలయం ప్రదర్శనను కోరుట్ల బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ కమీషనర్ టి.రాజేశ్వర్‌లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి సంబంధించిన వ్యక్తిత్వ వికాసానికి, జ్ఞానానికి, చైతన్యానికి సంబంధించిన అన్నిటికీ మూలాధారం ఒక పుస్తకమేనన్నారు. అనంతరం నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయ సిబ్బంది మాట్లాడుతూ మన పుస్తకాలయంతో విజ్ఞానం, వినోదం, సైన్స్, సాహిత్యం, బాలల కథలు, నవలలు, గణిత, ఆధ్యాత్మికం, పర్సనాలిటీ, సాంకేతిక, సామాజిక శాఖలకు చెందిన పుస్తకాలు పిల్లలకు, పెద్దలకు ప్రతి ఒక్కరికి ఎంతగానో విజ్ఞానానికి అందించే పుస్తకాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తకాలయ సిబ్బంది సిహెచ్.గోపాల్, ప్రభాకర్, క్రిష్ణ,, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ గురువారం చేపట్టారు. ఆగష్టు-2023ప్రగతి చక్రం అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా అత్యధిక ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లకు ప్రశంసపత్రాలు, క్యాస్ అవార్డు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ విజయమాధురి మాట్లాడుతూ కండక్టర్లు, డ్రైవర్లు ప్రయాణీకులను మెరుగైన ఆరోగ్యవంతమైన ప్రయాణాన్ని కల్పించి అత్యధిక ఆదాయం తీసుకువచ్చి డిపోని లాభాల బాటలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జిపి.సింగ్, మెకానికల్ ఫోర్‌మెన్ ఐఆర్‌కె.రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు..

## పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన నిందితుల అరెస్ట్

**- రిమాండ్‌కు తరలింపు**

వేములవాడ, ప్రభాతవార్త.

పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన నలుగురిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపించినట్లు వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. బుధవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించినందుకు హెడ్ కానిస్టేబుల్ గంగారామ్ ఇచ్చిన ఫిర్యాదుతో కడమంచి వంశీ, వానరాసి వెంకటయ్య, వానరాసి శ్రీనివాస్, మోతే సంపత్‌లపై కేసు నమోదు చేయడం, జరిగిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వీరిని గురువారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

# ఘనంగా గణపతి నిమజ్జన ఉత్సవాలు

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జన ఉత్సవాల్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గణేష్ భక్తమండలి సభ్యులు ఉదయం నుండి సాయంత్రం వరకు గణేష్ నిమజ్జన ఉత్సవాల కోసం ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం వేళలో ఆయా మండపాలలో వేద పండితులు పూజలు నిర్వహించారు. స్థానిక మున్సిపాలిటీ పక్షాన కొద్ది రోజుల క్రితం గోదావరి తీర ప్రాంతంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. గణేష్ ఊరేగింపు సమయంలో గణనాథులకు స్వాగతం పలికేందుకు మున్సిపాలిటీ పక్షాన నంది విగ్రహం వద్ద స్వాగత వేదిక ఏర్పాటు చేయగా, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఇసుక స్తంభం వద్ద వేదికను ఏర్పాటు చేశారు. సాయంత్రం నుండి గణనాథులను ఊరేగింపుగా తీసుకెళ్లగా బ్యాండ్ చప్పుల్లతో గణేష్ భక్త మండల సభ్యులు నృత్యాలు చేస్తూ గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. అర్ధరాత్రి దాటే వరకు సైతం గణనాథుల నిమజ్జనోత్సవ కార్యక్రమం కొనసాగింది. నంది విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై మంత్రి కొప్పుల ఈశ్వర్ గణనాథులకు స్వాగతం పలుకుతూ కార్యక్రమానుద్దేశించి ప్రసంగించారు.



# టెట్‌తో సంబంధం లేకుండానే ప్రమోషన్లు ఇవ్వాలి

**ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు**

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

విద్య హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) తప్పనిసరిగా ఉత్తీర్ణత కావాలని, ఎన్‌సిటిఈ 2010లో ఉత్తర్వులు విడుదల చేయడం వల్ల, దీనిని అనుసరించి తేది.23.08.2010 నుండి తప్పనిసరిగా ఉపాధ్యాయులు టెట్ పాస్ కావాలని, అంతకుముందు నియామకమైన వారికి టెట్ నుండి మినహాయింపు ఇస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం, దానికి అనుగుణం గానే 2010 కంటే పూర్వం నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు నివ్వాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, కార్యదర్శి నిలేటి ఎల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా ప్రస్తుత షెడ్యూల్లో ఇవ్వనున్న ప్రమోషన్లకు టెట్‌తో సంబంధం లేకుండా ప్రమోషన్లు కల్పించాలని, హైకోర్టు తీర్పు మేరకు ఉపాధ్యాయులకు టెట్‌ను వర్తింపచేయాలంటే 2010 తర్వాత నియామకమైన వారికి వారి సీనియారిటీ, అర్హతల మేరకు ప్రమోషన్ ఇస్తూనే టెట్ ఉత్తీర్ణతకు ఐదు సంవత్సరాల గడువు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విన్నవించారు.

# సేంద్రియ వ్యవసాయ పద్ధతులు భేష్

## నాబార్డ్ జియం డాక్టర్ హరిగోపాల్

పర్వతగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

భూసార యాజమాన్య పద్ధతులు అవలంబిస్తున్న కార్యక్రమాలు విధానంపై భేష్ నాబార్డ్ జియం డాక్టర్ హరిగోపాల్ అన్నారు. గురువారం పర్వతగిరి మండలంలోని ప్రజ్వల్ రైతుల ఉత్పత్తిదారుల సంఘం మరియు మారి స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రాజెక్టు కార్యక్రమాల కొరకై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి నాబార్డ్ అధికారులకు వివరిస్తూ ప్రజ్వల్ ఉత్పత్తిదారుల సంఘం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ముఖ్యంగా భూసార పరీక్షలు చేస్తూ భూసార సమతుల్యతపై అవగాహన కల్పిస్తూ భూసార పెంపుదల కొరకై మహిళా సాధికారతను పెంపొందించాలని ఉద్దేశంతో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తూ కంపోస్ట్ తయారు చేసి రైతులకు అందించడం జరుగుతుందని, హరిత హారం కాపాడాలని ఉద్దేశంతో నర్సరీల నుండి మొక్కలు రైతుల క్షేత్రాలలో పెట్టిస్తూ 25వేల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని అదనపు ఆదాయం సమకూర్చుకోవడం కొరకై మామిడి మొక్కలను అందిస్తున్నట్లు, సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులైనటువంటి లింగాకరణ బుటలు చిగురు ఆటాలు రైతులకు సంస్థ నుంచి పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. నాబార్డ్ జిఎం డాక్టర్ హరిగోపాల్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రజ్వల్ రైతుల ఉత్పత్తిదారుల సంఘం, నాబార్డ్ సంయుక్తంగా చిన్న చిన్న కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు ఈ పరిశ్రమలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు వివిధ పంటలకు విచ్చలవిడి రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడకం వల్ల పర్యావరణ వినాశనానికి గురవుతుంది. దీనికి ప్రత్యమ్నాయంగా ప్రజ్వల్ రైతుల ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ప్రాజెక్టు కార్యక్రమాలను అమలు చేయడం ఎంతో మంచిదని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతుల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రకాష్ రావు, సీఈఓ పెద్దపెల్లి రామ్మూర్తి, నవజీవన్ రైతు సహకార సంఘం అధ్యక్షులు బానోత్ వెంకన్న, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్, ప్రాజెక్టు సిబ్బంది తీటి శ్రీధర్, చింతం హిమ వర్షిని, ప్రజ్వల్ సలహా మండలి కమిటీ సభ్యులు రాములు, సంపత్ రావు, అరుణ, పద్మ, నవజీవన్ పాలకవర్గ సభ్యులు రవీందర్, పద్మ, భద్ర నాయక్, క్షేత్ర సిబ్బంది స్కైలాబ్ వెంకన్న, వేణు, శ్రీనివాస్, మమత, మౌనిక, సుజాత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



# మంత్రి హరీష్ రావును స్వాగతించిన సత్యవతి

## రాథోడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెడ్కో చైర్మన్, ఏరువా సతీష రెడ్డి, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు

ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు హెలిక్యాప్టర్‌లో వచ్చిన వైద్య, ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు ములుగుకు రాగా హెలిప్యాడ్ వద్ద స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, ఎంపీ మాలోతు కవిత, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, నాయకులు మెట్టు శ్రీనివాస్, సమ్మారావులు ఆయనకు పూల గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



# జగిత్యాల వార్త

# మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



ఐటి పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జగిత్యాలలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి అక్టోబర్ 3న రానున్న నేపథ్యంలో గురువారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని వేల్పూరులో కలిసి 4520 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంలో సహకరించిన సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించడం జరిగింది.

# ఉద్యోగులకు, పెన్షనర్లకు త్వరలోనే పిఆర్సీ

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

ఉద్యోగులకు, పెన్షనర్స్‌కు త్వరలోనే పిఆర్సీ నోటిఫికేషన్ వస్తుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హామీ ఇచ్చారని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో తమ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి నవనీత రావుల ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లాల కార్యవర్గ ప్రతినిధులు మంత్రి హరీష్‌రావును కలిశారు. ఈ సందర్భంగా పిఆర్సీ, ప్రతినెలా ఫస్ట్ తారీకునే పెన్షన్లు, పెండింగ్ డిఏలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల సత్వర మంజూరు తదితర సమస్యలను దృష్టికి తీసుకురాగా మంత్రి స్పందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు వెలముల ప్రకాష్‌రావు, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, కార్యదర్శి రాజమోహన్, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ పట్వారి నారాయణరెడ్డి ఇక లేరు

ఎండపల్లి, ప్రభాతవార్త :

ఎండపల్లి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గూడ రాంరెడ్డి తండ్రి కొండాపూర్ మాజీ పట్వారి గూడ నారాయణరెడ్డి (91) బుధవారం రాత్రి స్వర్గస్తులైనారు. బిఆర్ఎస్ పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పలు పార్టీల పలువురు నేతలు నారాయణ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# ఏకపక్ష నిర్ణయాల ఫిర్యాదుపై డిఎల్‌పివో విచారణ

కొడిమ్యాల, ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామ సర్పంచ్–ఉప సర్పంచ్‌ల ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, పలు విషయములపై ఈనెల 11వ తేదినా ఎనిమిది మంది వార్డు మెంబర్లు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం డిఎల్‌పివో శంకర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల, ఇరువురి సమక్షంలో విచారణ చేపట్టడం జరిగింది. రికార్డులు పరిశీలించి స్టాధీనం చేసుకున్నట్లు డిఎల్‌పివో శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి రాజకిషన్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గోగురి తిరుపతిరెడ్డి, గంగాధర సురేష్, జీడిగే కావ్యశ్రీ, మందల గోపాల్‌రెడ్డి, మానుపాటి కనుకవ్వ, పిసరి శిరీష, మొగిలి మల్లేశం ఉన్నారు.

# పెంచిన వేతనాలు ఏరియార్స్‌తో సహా చెల్లించాలి

**-సిఐటియు**

**తిప్పర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**
మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్




8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తిలో ఎంఈఓ ఆఫీస్ ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెను గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022 మార్చిలో ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2వేలు వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి నేటికి అమలు చేయలేదని అన్నారు.తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మూడు రోజుల టోకెన్ సమ్మె చేసిన సందర్భంగా 2023 జులైలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కమీషనర్ కరుణ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేతనాలు పెంచుతున్నామని మరోసారి ప్రకటించారు. జీవో నెంబర్ 8 విడుదల చేస్తూ పెంచిన రూ. 2వేలు వేతనం నేటి నుండి అమలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితమైందని నేటికి అవి ఇవ్వలేదని అన్నారు. అతి తక్కువ పెంచిన రెండువేలతో కలిసి నెలకు రూ.3వేల వేతనంతో ఎలా పనిచేయాలని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్త మెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలని అవసరమైన చోట వంట సామగ్రి, సబ్సిడీపై గ్యాస్, కాటన్ యూనిఫామ్స్, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే మధ్యాహ్న భోజనకార్మికుల వేతనాలు పెంపు ఇతర సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి పోలగాని యాదమ్మ, నిర్మల, కళమ్మ, రుతమ్మ, స్వప్న, పద్మ, వెంకటమనమ, మల్లమ్మ, బుచ్చమ్మ, సత్తెమ్మ, రేణుకా సైదమ్మ, మల్లమ్మ, కౌసల్య, అనసూర్య, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారం రక్షణ కల్పించి మాకు న్యాయం చేయండి

**నకిరేకల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**
రోడ్డు విస్తరణకు మేము అడ్డంకి కాదు. వ్యతిరేకము కాదు.కానీ ఉత్తర్వులను అనుసరించి మాకు న్యాయం చేసి విస్తరించండి అని మార్కెట్ రోడ్డు కాలనీ వాసులు జిల్లా కలెక్టర్‌కి, జిల్లా ఎస్పికి, మున్సిపాలిటీ కమీషనర్ సంబంధిత అధికారులకు వినతిపత్రం అందించనైనది. చట్ట ప్రకారం మాకు రక్షణ కల్పించి మా ఇండ్లను కూల్చకుండా కాపాడాలని నకిరేకల్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్, సిఐకి పిటీషన్ ఇవ్వనైనది. హైకోర్టు ఆర్డర్ కాపీ ఐ.ఏ.నెం. 1/2023 ఇన్ డబ్ల్యూపి నెం. 26817 / 2023 ప్రకారం చట్టం ప్రకారం ప్రొసిడింగ్స్ పాటించకుండా దౌర్జన్యంగా చేస్తున్న ఒత్తిడి వల్ల మేము అభద్రతా భావంలో ఉన్నాం. నకిరేకల్ పహాణి నక్షలో లేని మా వీధి గుండా దారి ఇస్తున్న సందర్భంలో చట్ట ప్రకారం ప్రొసిడింగ్స్ పాటించకుండా దౌర్జ న్యంగా చేస్తున్న ఒత్తిడి వల్ల మేము అభద్రతాభావంతో ఉన్నాం. ఈవీధిలో



కొన్ని రోజులుగా బుల్డోజర్లు నిలిపి, కాలనీ వాసులను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇట్టి చర్యలు ఆపాలని కోరుకుంటు న్నాం. కోర్టు తీర్పుకు అనుకూలంగా రోడ్డు విస్తరణ చేసి, మాకు న్యాయం చేయండని మార్కెట్ రోడ్డు వాసులు కోరుతున్నారు.

## వివేకానంద నగర్‌లో ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



వివేకానంద నగర్‌లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రకు ముందు వివేకానంద నగర్‌లోని సీతారామంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలతో పాటు శోభాయాత్రలో నల్లగొండ డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జన శోభయాత్రను అత్యంత భక్తి శ్రద్దల మధ్య ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. మిగిలిన ప్రాంతాలలో సైతం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని స్నేహ పూర్వక భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, సిద్దు, మహేందర్, యాట మధు, సైదాచారి, సంతు, వివేకానంద నగర్, యువక మండలి సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జీపు జాతాను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**
సెప్టెంబర్ 30వ తేదీన నిర్వహించే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆద్వర్యంల్లఓ నిర్వహించే జీపు జాతాను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జీపు జాతా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరీ, దోనూరి నిర్మల, కల్లూరి నాగమణి, బత్తుల జయమ్మ, దొడ్డి అండాలు, ఎండి.రేష్మా తదితరులున్నారు.

## రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కెసిఆర్‌దే

**- ఎమ్మెల్యే నోముల భగత్**

గుర్రంపోడ్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసన సభ్యులు నోముల భగత్ అన్నారు. గురువారం మండలం లోని వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏదోరకంగా ఆర్థికంగా బలోపేతం చెందడానికి రైతు భీమా రైతుబంధు, ఆసరా ఫించన్, కళ్యాణ లక్ష్మి, బిసిబంధు, దళిత బంధు, గృహలక్ష్మి, వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోని గ్రామాలకు సిసి రోడ్లు వైకుంఠ ద్వామాలను రైతు వేదికలను పల్లె ప్రకృతి వనాల క్రీడా ప్రాంగణం లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నా ఘనత కెసిఆర్ దే అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా మండలంలోని పల్లె అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసినారు. గుర్రంపోడ్ ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు, ధనుంజయ, గజ్జల చెన్నా రెడ్డి, తదితరులు పాల్గన్నారు.

## మండలంలో గణేష్ నిమజ్జనం

**నడిగూడెం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**
మండలకేంద్రమైన నడిగూడెం, చుట్టపక్కల గ్రామాల్లో పలు వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలకు గురువారం నిమజ్జనం చేశారు. బృందా వనపురం, రామాపురం, రత్నవరం, సిరిపురం, రామచంద్రాపురం,తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ట్రాక్టర్లపై ఏర్పాటు చేసి గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించి నినాదాలు చేస్తూ సాగర్ ఎడమకాల్వ, పాలేరు రిజార్వాయర్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.

## వినాయకుడి శోభయాత్రలో పాల్గొన్న సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త:**
చిట్యాల పట్టణంలో 10వ వార్డులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి శోభాయాత్రలో తెలంగాణ ఉద్యమకారుడు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తిశ్రద్దలతో శాంతియుతంగా శోభయాత్ర జరుపుకోవాలని కోరారు. అనంతరం కమిటి సభ్యులు సంజయ్ దాస్ గౌడ్‌ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తీగల శివ, పెరుమాళ్ళ ప్రదీప్, పంగ రెక్క ప్రణయ్, తీగల పవన్, బొప్పని సునీల్, ఈసం రాజు తదితరులు పాల్గొన్నారు

## 24 గంటల కరెంటు ఉత్తిదే

**-కుందూరు జైవీర్‌రెడ్డి**



**గుర్రంపోడ్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**
రైతులకు ప్రభుత్వం 24గంటల కరెంటు ఇస్తామంటున్న మాట ఉత్తిదే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం గుర్రంపోడ్ మండల కొప్పోల్‌లోని సబ్ స్టేషన్‌ని సందర్శించిన ఆయన లాగ్ బుక్‌లను పరిశీలించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 3పేస్ కరెంటు లేకపోవడంతో విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాటలు చెబుతూ రైతుల్ని మోసం చేస్తుందని వరిషేలు, పొట్టకి వచ్చేదశలో కరెంటు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న జైవీర్‌రెడ్డి స్పందించి అధికారులతో కోతలు లేని కరెంటు ఇవ్వాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, కాటేపల్లిరాధాకృష్ణ, వడ్డెగోని యాదగిరిగౌడ్, మండల అధ్యక్షులు సర్వయ్య,వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీష్‌రెడ్డి, మేడి వెంకన్న, బొమ్ము శ్రీనివాస్, కొత్త నాగరాజు, మారపాక కాషయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్‌లో ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:
వివేకానంద నగర్‌లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రకు ముందు వివేకానంద నగర్‌లోని సీతారామంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలతో పాటు శోభాయాత్రలో నల్లగొండ డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జన శోభయాత్రను అత్యంత భక్తి శ్రద్దల మధ్య ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. మిగిలిన ప్రాంతాలలో సైతం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని స్నేహ పూర్వక భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, సిద్దు, మహేందర్, యాట మధు, సైదాచారి, సంతు, వివేకానంద నగర్, యువక మండలి సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పెంబి, ప్రభాతవార్త :**
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పెంబి మండల మధ్యాహ్న భోజన కార్మికులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2000 అదనంగా పెంచినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు.

# మూలవాగు పై నాలుగు హై లెవల్ వంతెనలు చేపడతాం..

**-గిరిజన పోడు భూముల సమస్యల పరిష్కారానికి కృషి**

**-వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసింహారావు**

కోనరావుపేట,ప్రభాతవార్త



మూలవాగు పై నాలుగు హై లెవల్ వంతెనల నిర్మాణాలు చేపడతామని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు హామీ ఇచ్చారు. గురువారం కోనరావుపేట మండలం బావు సాయిపేట, మామిడిపల్లి, గోవింద రావుపేట తండా, వట్టిమల్ల, గొల్లపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలో ఆత్మీయ పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. జరుగబోయే ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత మండలంలో మొదటి కార్యక్రమం మూలవాగు పై కొట్టుకుపోయిన కాజ్‌వేల ప్రాంతంలో హై లెవల్ వంతెనల నిర్మాణానికి శ్రీకారం చూడుతా మన్నారు. గిరిజనలు పోడు భూముల సమస్యలను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడే సీఎం కేసీఆర్‌ను మూడో సారి ముఖ్య మంత్రిగా చేసే బాధ్యత మన అందరి పై ఉందన్నారు. ఆయన ద్వారానే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ముందుకు వచ్చానని, జరుగబోయే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ చంద్రయ్య గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండనర్సయ్యయాదవ్, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు, సర్పంచ్‌లు గంగాధర్,కొమ్ము స్వప్న, కొక్కుల భారత,జగన్, బీఆర్ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, జీవన్‌గౌడ్, రమణారెడ్డి, షేక్ యూసుఫ్, కొక్కుల రాజులు ఉన్నారు.

## అక్టోబర్ 2న తెలంగాణ వంజరి సంఘం సర్వసభ్య సమావేశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం సర్వసభ్య సమావేశం అక్టోబర్ 2న సోమవారం ఉదయం 10.30 నిమిషాలకు సర్వసభ్య సమావేశం సంఘ భవనం తార్నాక హైదరాబాద్‌లో సమావేశం జరుపబడును.కావున వంజరి కులస్తులందరూ రాష్ట్ర,జిల్లా,పట్టణ గ్రామీణ పరిధిలోని వంజరి కులస్తులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం అధ్యక్షులు కాలేరు నరేష్,ప్రధాన కార్యదర్శి కొండల్ అండ్ కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేంధర్,జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్‌లు పిలుపునిచ్చారు.కావున వంజరి సోదర సోదరీమణులు అందరూ ఇట్టి సర్వసభ్య సమావేశానికి అధిక సంఖ్యలో హాజరు కాగలరని కోరుచున్నారు.తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్,జగిత్యాల సెల్ నెంబర్.90147903

## కల్లెడ పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కల్లెడ సంఘ ఆవరణలో చైర్మన్ అన్నమనేని సందీప్‌రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంఘం యొక్క 2023-24 వార్షిక నివేదిక సమర్పించడం జరిగింది.రైతులకు 26 లక్షలు దీర్ఘకాలిక,ఒక కోటి రూపాయలు పంట ఋణాలు మంజూరు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్‌లు,సిఈవో,సంఘ సభ్యులు,ఇతర రైతులు పాల్గొన్నారు.

## ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడాపోటీలు

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి క్రీడా పోటీలో నిర్వహించినట్లు జిల్లా పాఠశాలల క్రీడల ప్రధాన కార్యదర్శి పి.సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రో బాల్ 14,17 సంవత్సరాలు కలిగిన బాల బాలికలలు మొత్తం 150 మంది, స్కాటింగ్‌లో అండర్ 11,14,17 విభాగాల్లో బాల బాలికలు 60 మంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఫాతిమా కాన్వెంట్ ప్రిన్సిపల్ సిస్టర్ సాఫల్య ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, పాతిమాకాన్వెంట్ ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన బీఆర్ఎస్ నాయకులు

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

ఈస్‌గాం ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను స్థానిక బీఆర్ఎస్ నాయకులు పూడ్చివేశారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై గత కొన్ని రోజులుగా గుంతలు ఏర్పడి వాహనదారులు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున స్థానిక బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో ట్రాక్టర్‌తో మట్టిని తీసుకొచ్చి శ్రమదానం చేసి పూడ్చివేసినట్లు వారు తెలిపారు. గుంతలు పూడ్చివేత పనులను ఈస్‌గాం సర్పంచ్ బోట్లకుంట మల్లేష్ దగ్గరుండి పరిశీలించారు. ప్రధాన రహదారిపై గుంతలను పూడ్చిన స్థానిక బీఆర్ఎస్ నాయకులను, సర్పంచ్‌ని ఈ సందర్భంగా ప్రజలు,వాహనదారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్వదేష్ శర్మ, స్థానిక బీఆర్ఎస్ నాయకులు అర్జున్, తిరుపతిగౌడ్, నర్సయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు పర్శ చంద్రశేఖర్‌ను ఘన సన్మానం

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఆరెగూడ ఇటీవల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టిన భారత జాగృతి జిల్లా అధ్యక్షులు పర్శ చంద్రశేఖర్ సతీమణి జ్యోతిలను గురువారం వారి నివాసలంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాచధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గెజిటెడ్ ప్రధానోపాఉధ్యాయులు పదోన్నతి రావడం సంతోషంగా ఉందని విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా కో కన్వీనర్ జంగం లక్ష్మయ్య, సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ డోకె దామోదర్, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ మాచర్ల వినోద, జిల్లా యూత్ కో కన్వీనర్ ఆయిల్ల శంకర్, కాగజ్‌నగర్ మండల కన్వీనర్ సీహెచ్ దేవిదాస్, సాంస్కృతిక విభాగం కన్వీనర్ సీహెచ్ స్వామి, కో కన్వీనర్ రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.90,116 ధర పలికిన నవోదయ గణేష్ మండలి లడ్డూ వేలం

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో లడ్డూ వేలానికి అత్యంత ప్రధాన్యత ఉంటుంది. ప్రతీ యేటా వేలం పాడి గణేషుడి లడ్డూని దక్కించుకుంటారు. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న లడ్డూను దక్కించుకుంటే సిరి సంపదలు, ఆయురారోగ్యాలు దక్కుతాయని భక్తులు విశ్వాసం. అయితే కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామంలోని నవోదయ గణేష్ మండలి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూ వేలం ఏకంగా రూ. 90,116 ధర పలికింది. నవోదయ గణేష్ మండలిలో తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణేష్ లడ్డూకి మండలి నిర్వాహకులు వేల పాట ప్రారంభించగా లడ్డూ వేలంలో పలువురు పోటీ పడ్డారు. చివరిగా ఎల్లాకుల రాజు అనే వ్యక్తి 90,116 రూపాయలకు లడ్డూను దక్కించుకున్నాడు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని ఆయా గ్రామాల్లో తొమ్మి రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు గురువారం నిమజ్జనానికి తరలాడు. మండలంలోని వివిధ గ్రామాల్లోని మండపాల్లో కొలవై గణనాథుడిని దర్శించుకునేందుకు గురువారం సాయంత్రం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అంతకు ముందు ఆయా గణేష్ మండపాలలో ప్రతిష్టించి వినాయక మండపాలలో అన్నదానం చేశారు. అనంతరం ప్రత్యేక వాహనాలను అలంకరించి ఆట పాట, మహిళలు, యువతీ యువకులు, చిన్నారుల నృత్యాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం సమీపంలోని వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం కల్పించాలి

**-కోనరావుపేటలో కార్మికుల ఆందోళన**

కోనరావుపేట,ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో మధ్యహ్న భోజన కార్మికులకు కనీస వేతనం కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సీఐటీయూ అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు.గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యహ్న భోజన కార్మికులు సమ్మెకు దిగారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ ప్రాంతం వరకు ర్యాలీగా వచ్చి, ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ 2022 బడ్జెట్ సమావేశాల్లో సీఎం కేసీఆర్ మధ్యహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించి, ఇప్పటి వరకు నిధులు విడుదల చేయలేదన్నారు. జీవో నెంబర్ 8 ప్రకారం చెల్లించాలని , కొత్త మెనూ సవరించి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గౌరవ వేతనం రూ.15 వేలు ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తమ న్యాయమైనా డిమాండ్‌లు పరిష్కరించే వరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకవస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురజాల శ్రీధర్,నర్సవ్వ, బాలమణి, పద్మ,సత్తవ్వ, సంధ్యతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ మండల అద్యక్షునిగా మోత్కూరి నవీన్ నియామకం

రామగిరి-ప్రభాతవార్త



ఎన్ఎస్‌యుఐ మండల అద్యక్షునిగా రామగిరి మండలం సెంటినరీకాలనీకి చెందిన మోత్కూరి నవీన్ ను నియమిస్తున్నట్లు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అద్యక్షులు బలుమూరి వెంకట్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా మోత్కూరి నవీన్ మాట్లాడుతూ మండలంలో ఎన్ఎస్‌యుఐ ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.అదేవిదంగా తనను నియమించిన బలుమూరి వెంకట్ కి కృతజ్ఞతలు తెలుపుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్యెల్యే శ్రీధర్ బాబు,శ్రీనుబాబు,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్,మండల అద్యక్షుడు తోట చంద్రయ్య,మాజీ ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసీరాం గార్లకు హృదయపూర్వక దన్యవాదాలు తెలిపారు.

# మానేరు ఒడికి తరలిన వినాయకులు







### - డప్పుచప్పుళ్లు, కోలాటాల మధ్య నిమజ్జనం
### - ఎలాంటి సంఘటనలు జరుగకుండ పోలీసుల భద్రత

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** గత పదకొండు రోజులు పాటు పూజలందుకున్న గణనాధునికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయక చవితి పండుగ నుంచి పదకొండు రోజుల వరకు పూజలందుకున్న గణనాధుడు మానేరు గంగమ్మ ఒడికి చేరాడు. జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పట్టణంలో చివరి రోజైన గురువారం మండపాల నిర్వాహకులు ప్రత్యేక పూజల తరువాత నిమజ్జనానికి బయలు దేరారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో పెద్దపెద్ద వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్ళారు. డప్పు చప్పుళ్ళ, యువకుల నృత్యాలు, చిన్నాపెద్దా తేడా లేకుండ కోలాటాలతో వెళ్ళారు. సాయంత్రం నుంచి వినాయకులను తరలించే కార్యక్రమం ప్రారంబం కాగా శుక్రవారం వేకువ జాము వరకు నిమజ్జనం చేశారు. మున్సిపల్ పాలకవర్గం, అధికారులు నిమజ్జనం సందర్భంగా మానేరు వాగులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గాందీచౌక్‌లో ఉత్సవ కమిటి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వేదిక ద్వారా శోభయాత్రగా వస్తున్న వినాయకులకు స్వాగతం పలికారు. నిమజ్జనం సందర్భంగా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లను చేశారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. ముఖ్య కూడళ్లలో పోలీసులను మోహరించారు. జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు తదితరలు పరిశీలించారు.





## నాణ్యత లేకుండా వేసిన రోడ్లు ఆరు నెలలకే పగుళ్లు


**ఎలిగేడు,ప్రభాతవార్త :** రోడ్ల నిర్మాణాల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న అధికారుల నిర్లక్ష్యంతో వేసిన రోడ్లు మూడు నాళ్ళకే రోడ్లు చెడిపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎలిగేడు మండలం నర్సాపూర్ నుండి పూసాల వరకు నిర్మించిన రోడ్డు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించక నాసిరకము మెటీరియల్ వాడడంతో వేసిన ఆరు నెలలకే పగుళ్ళు పడి రోడ్డు చెడిపోయింది. పర్యవేక్షించవలసిన అధికారులు రోడ్డు వైపు రాకపోవడంతో కాంట్రాక్టర్ ఇస్తానుసారంగా నాణ్యత లేకుండా రోడ్డు నిర్మించడం వల్ల లక్షల రూపాయల ప్రజాధనం వృధా అయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం సమయంలో సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఉండవలసి ఉన్న మామూళ్ల మత్తులో ఆ వైపుకు రాకపోవడంతో నాణ్యత లేక రోడ్డు పగుళ్ల పడి చెడిపోతున్న అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఇలాంటి కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టులో పెట్టి టెండర్లు వేయకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# విషం చిమ్ముతున్న రైస్ మిల్లు

### - కలుషిత నీటీతో దుర్గందం - వ్యాధులబారీన పడుతున్న పిల్లలు
### -ఇబ్బంది పడుతున్న సమీప ఇళ్ళ ప్రజలు
### - బయటకు రాకుండా చూడాలని విన్నవించిన లెక్కచేయని యాజమాన్యం

**తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్,మానకొండూర్ గ్రామాల శివారులోని ఓ రైస్ మిల్లు సమీపంలో నివాసులపై విషం చిమ్ముతుంది. మిల్లులోని వ్యర్ధపు నీటిని బయటకు వదులుతుంది. దీంతో సమీపంలోని నివాసం ఉంటున్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాలుష్యపు నీరు బయటకు రాకుండా చూడాలని ఎన్నిసార్లు విన్నవించినా యాజమాన్యం పట్టించుకోవడం లేదని స్దానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





**నిబంధనలకు విరుద్దంగా ..** అలుగునూర్ శివారులోని అరుణోదయ ఇండస్ట్రీస్ అనే రైస్ మిల్లు నిబంధనలకు విరుద్దంగా బాయిల్డ్ నీటీని బయటకు వదులుతోంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం నీటిని మిల్లు ఆవరణలోని గుంతలోకి వదలాలి. ధాన్యం బాయిల్డ్ చేసే సమయంలో రసాయనాలు కలుపడం ద్వారా నీరు కలుషితం, విషతుల్యం అవుతుంది. ఆ నీటినీ బయటకు వదిలితే సమీపంలోని భూగర్బ జలాలు కూడ కలుషితం అవుతాయి. అయినా అరుణోదయ ఇండ్రస్టీస్ మాత్రం నీటినీ బయటకు వదులుతోంది. దీంతో దుర్గందం వెదజల్లుతుండగా స్దానికంగా ఉండే ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

**పెరుగుతున్న ఈగలు, దోమలు, పందులు...** మురుగునీటీ కారణంగా దోమలు, ఈగలు పెరుగుతున్నాయి. పందులు స్వైరవహారం చేస్తున్నాయి. ఈ కారణంగా సమీపంలోని ఇళ్ళ ప్రజలు పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. మిల్లు నీరు బయటకు రాకుండా చూడాలని విన్నవించినా యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇళ్ళను కప్పేస్తున్న ఊక...** మరోవైపు మిల్లు నుంచి ఊక బయటకు వస్తోంది. ధాన్యం మరాడించే సమయంలో ఊక బయటకు రాకుండా మిల్లు యాజమాన్యం చర్యలు తీసుకోవాలి. కానీ అరుణోదయ ఇండ్రస్టీస్ నిబంధనలు తమకు పట్టవు అన్నట్లు వ్యవహరిస్తోంది. ఫలితంగా ఊక సమీపంలోని ఇళ్ళలోకి వస్తోంది. బయటకు వస్తే కళ్ళలో పడుతుందని స్దానికులు చెబుతున్నారు.

**పొల్యూషన్‌కంట్రోలు బోర్డుకు వెళ్ళే యోచన..** తాము ఎన్ని సార్లు చెప్పినా అరుణోదయ యాజమాన్యం పట్టించుకోవడం లేదని ,అధికారులకు ఫిర్యాదు చేసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని అల్గునూర్ ప్రజలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోమిల్లు యాజమాన్యంపై త్వరలో రామగుండం పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు, కరీంనగర్ మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేయాలనుకుంటున్నామని స్దానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అదికారులు స్పందించి నిబంధనలకు విరుద్దంగా వ్యర్ధపు నీటిని బయటకు వదులుతూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్న రైస్ మిల్లుపై చర్యలుతీసుకోవాలని కోరుతున్నారు.

## ఎన్నికల్లో సమూలమైన మార్పులు చేయకుండా ఎన్నికలు నిర్వహించవద్దు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో ఎన్నికలు గత ఆరు సార్లు నిర్వహించడం వల్ల ఆ అనుభవం రిత్యా కార్మికులకు నష్టం జరిగిందే తప్పా లాభం జరగలేదని అనుభవం చెప్తున్న దృష్ట్యా ఎన్నికల్లో సమూలమైన మార్పులు చేయకుండా ఎన్నికలు నిర్వహించవద్దని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహా రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అప్పటి వరకు యూనియన్లను సమానంగా చూడాలని, మొదటి నుంచి సిఐటియు చెబుతున్న వాస్తవాన్ని కార్మికులు అర్థం చేసుకోవాలని, అందుకనే ప్రస్తుత అన్ని సంఘాల ఒత్తిడి మేరకు సింగరేణి యాజమాన్యం అన్ని సంఘాలను మైన్ ్స, డిపార్ట్‌మెంట్ల నుంచి ఏరియా కార్పొరేట్ల స్థాయి వరకు సమానంగా చూస్తూ సర్క్యూలర్ జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, దీని వల్ల కార్మికులు అనుభవిస్తున్న ఇబ్బందులను చర్చించటానికి, పరిష్కరించటానికి అన్ని యూనియన్లు ఒత్తి తీసుకు రావడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డిప్యూటీ సిఎల్‌సి ఏకపక్షంగా 15 సంఘాలలో కేవలం రెండు సంఘాలతో మాట్లాడి యాజమాన్య ప్రాతినిధ్యం లేకుండా ఎన్నికల షెడ్యూల్‌ను ఏకపక్షంగా జారీ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కష్టాలు తప్పవు ఎమ్మెల్యే దాసరి



**జూలపల్లి,ప్రభాతవార్త :** నాగులపల్లి నండుడి భూపాలపట్నం వరకు డిఎంఎఫ్‌టి నిధులతో ఒక కోటి 60 లక్షల రూపాయలతో నిర్మించే బీటి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపక చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఓట్ల కోసం దొంగ మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే కష్టాల పాలవుతారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం రోజున జూలపల్లి మండలం నాగుపల్లి, చీమలపేట గ్రామాలలో గడపగడపకు ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. అనంతరం మాట్లాడుతూ 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఓట్ల కోసం దొంగ హామీలు, 6 గ్యారంటీలు 60 గ్యారంటీలని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలను అమలుచేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో 4000 రూపాయల పింఛన్ వెంటనే అమలు చేయాలన్నారు. తెలంగాణలో అమలవుతున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, దళిత బంధు, కేసీఆర్ కిట్టు లాంటి పథకాలను అక్కడా అమలుచేయాలన్నారు. 50 ఏళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, 9 ఏళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపికి మరోసారి గుణపాఠం చెప్పలన్నారు. గత రెండు పర్యాయాలు ఆదరించిన విధంగానే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. సీఎంగా మూడోసారి కేసీఆర్ గెలవడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి, గౌరవ మండలాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, వైస్ ఎంపిపి మొగురం రమేష్, కుమ్మరికుంట ఎంపిటిసి తమ్మడవేన మల్లేశం, తేలుకుంటు ఎంపీటీసీ కత్తెర్ల శ్రీనివాస్, కరాటే లక్ష్మణ్, తొగరు శ్రీనివాస్, మండల కో ఆప్షన్ లాల్ మహమ్మద్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, సర్పంచ్‌లు వీరయ్య, తొంటి పద్మ బుచ్చయ్య, ఉపసర్పంచ్‌లు అంజయ్య, ముత్యాల పావని స్వామి, మాజీ సర్పంచ్‌లు రాజేశం, రవి, గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్న, మండల గౌరవ సర్పంచ్‌లు సంతోష్ రావు, బంటు ఎల్లన్న, కొత్త శకుంతల రవితో పాటు భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు బెడ్లు చాలక వరండాలలో పడుకోబెడుతున్నారు

**- ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరపీడితులను పరామర్శించిన కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రి జ్వరపీడితులతో కిక్కిరిసోయిందని, బెడ్లు సరిపోక వరండాలలో పడుకోబెడుతున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న చికిత్స, సౌకర్యాల గురించి తెలుసుకోవడానికి నరేందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేక ప్రజలు జ్వరాల భారిన పడుతున్నారని, జ్వరంతో ఆసుపత్రులకు వచ్చిన రోగులకు ప్రభుత్వం సౌకర్యం కల్పించడంలో విఫలమైందని పేర్కొన్నారు. స్థానిక మంత్రి గంగుల కమలాకర్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దడానికి స్పెషల్ ఫండ్స్ కేటాయించి సౌకర్యాలు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దన్న సింగ్, జీడీ రమేష్, పోరండ్ల రమేష్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, అన్నే జ్యోతి, స్వరూప, మహమ్మద్ భారీ,



బషీర్, మెతుకు కాంతయ్య, ముక్క భాస్కర్, కుర్ర పోచయ్య, ఇమామ్, ఖలీల్, మామిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 116వ జయంతిని పురస్కరించుకొని బోయవాడలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగశీలి, నేటి యువతకు ఆదర్శప్రాయుడు భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకుని సామ్రాజ్యవాద పాలకుల విధానాలపై గళం విప్పేందుకు యువత నడుం బిగించాలన్నారు. దేశ సంపదను ప్రజలందరికీ చెందేలా ఉవ్వెత్తున సమరశీల పోరాటాలు చేయటమే భగత్ సింగ్ లాంటి విప్లవ కిశోరాలకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. దేశంలో భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ కింద నిరుద్యోగులందరిగాను నిరుద్యోగ భృతిని భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని మోడీ సర్కార్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర



కార్యదర్శి చెంచల మురళి, వెంకటేష్, శ్రీకాంత్, భాస్కర్, రాజు, సన్నీ, సదాశివ్, రమేష్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి నింపిన భగత్ సింగ్ విప్లవం

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ చరిత్ర చైతన్య పూరితమైందని, విప్లవం వర్ధిలాలి అనే నినాదాన్ని తీసుకువచ్చి, దేశం నలుమూలల ఆ నినాదం మార్మోగి ప్రజల్ని చైతన్యవంతులను చేసి, బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు భగత్ సింగ్ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం షాహిద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భగత్ నగర్‌లో గల భగత్ సింగ్ విగ్రహానికి బీజేపీ శ్రేణులు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశభక్తికి నిలువెత్తు రూపం, పోరాట స్ఫూర్తికి ప్రతిరూపంగా భగత్ సింగ్ నిలుస్తారన్నారు. దేశానికి, భరతమాతకు చేసిన భగత్ సింగ్ చేసిన సేవను త్యాగాన్ని ఆయన జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్, కటకం లోకేష్, నాంపల్లి శ్రీనివాస్, బల్బీర్ సింగ్, మోతె గంగారెడ్డి, కెంచ శేఖర్, చాడ ఆనంద్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గాగిరెడ్డిపల్లి రైతు సంఘం సొసైటీ అధ్యక్షుడిగా మంద శ్రీనివాస్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో నాబార్డు వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ రైతు సంఘం సొసైటీ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన మంద శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఇందులో ఉపాధ్యక్షుడిగా కూన సురేష్, క్యార్దర్శి జెల్ల కుమార్, కోశాధికారి బొమ్మగాని రాజబహదూర్, ఉపకోశాధికారి అన్నాడి స్వరూప, డైరెక్టర్లు నారాల రాజయ్య, అన్నాడి నరసింహారెడ్డి, వెంకటయ్య, సులోచన, సంపత్ లను ఎన్నుకున్నట్లు ఎన్నికల పర్యవేక్షణ అధికారి రామారావు తెలుపుతూ గెలుపొందిన వారికి ఈ సందర్భంగా నియామకపు పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన మంద శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించిన అందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ మీ అందరి సహాయ సహకారంతో సొసైటీని ముందుకు తీసుకు వెళ్తానని, రైతులకు కావాల్సిన ఎరువులను సకాలంలో తెప్పించి అందుబాటులో ఉంచుతానని, సొసైటీ బలోపేతానికి



నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు కృషి చేసిన సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, ఉపసర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు, కుల సంఘాల పెద్దలు, గ్రామ యువకులకు మంద శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## కరీంనగర్ వార్త

# స్వామినాథన్ మరణంపై తీవ్ర సంతాపం తెలియజేసిన మంత్రి గంగుల

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భారత హరితవిప్లవ పితామహుడు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ మృతి పట్ల రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. యావత్ దేశానికి తన పరిశోధనలతో ఎంతో సేవ చేసారని, ఆయన కృషితో నేడు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో సాధించిన ఘనత స్వయం సమృద్ధి దిశగా నడిపిస్తుందని కొనియాడారు. ఈ విషాద సమయంలో స్వామినాథన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికి టెట్ ఉత్తీర్ణత ఉండాలనటం విచారకరం

**- టీపటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి దామోదర్‌రెడ్డి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష పేపర్ 2 ఉత్తీర్ణులైన వారికే స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు ఇవ్వాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వటం విచారకరం అని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హైకోర్టు తీర్పును పునః పరిశీలన చేసి, సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టీపీటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుడు ఎవరూ టెట్ వ్రాయలేదని, హఠాత్తుగా టెట్ ఉత్తీర్ణులైతేనే పదోన్నతి అనడం పోదన్నతుల కోసం ఎనిమిదేళ్లుగా ఎదురు చూస్తున్న సీనియర్ టీచర్లకు అశనిపాతమైందని, పోస్టులకు సరిపడా అభ్యర్థులు కూడా లభ్యమయ్యే పరిస్థితి లేదని, కనుక రాష్ట్ర ప్రభుత్వం తీర్పుపై పునః సమీక్షకు అప్పీల్ చేయాలని, పోదోన్నతుల షెడ్యూల్ కొనసాగించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# కొత్తపల్లి మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా పండుగ సాయి కృష్ణ

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** కొత్తపల్లి మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా పండుగ సాయి కృష్ణను రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ కమిటీ నియమించింది. ఈ సందర్భంగా పండుగ సాయి కృష్ణ మాట్లాడుతూ.. అధ్యక్షులుగా అవకాశం కల్పించిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి, ఎన్ఎస్‌యుఐ స్టేట్ ప్రెసిడెంట్ బల్మూరి వెంకట్‌కి, స్టేట్ ఇంచార్జి అక్షయ్ లక్రకి, నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు అనిల్‌కి, టౌన్ ప్రెసిడెంట్



అజయ్‌రావుకి, నియామకానికి సహకరించినవారికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర జిల్లా పార్టీ అవకాశం కల్పించినందుకు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని తెలియజేశారు.

# ఘనంగా మేయర్ యాదగిరి సునీల్‌రావు జన్మదిన వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లో గురువారం నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్‌రావు 56వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు యువజన, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కేక్ కటింగ్, ప్రత్యేక పూజలు, పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మేయర్ యాదగిరి సునీల్‌రావు కార్యక్రమాల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు చేసి, కేక్ కట్ చేస్తూ సంబరాలు చేశారు. మేయర్ పలు చోట్ల అభిమానులు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పౌర సరఫరాల, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ మీసేవ కార్యాలయంలో మేయర్ యాదగిరి సునీల్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ మంత్రి గంగులకు పూల మొక్కను అందించి జన్మదిన సందర్భంగా మంత్రి ఆశీర్వాదం స్వీకరించారు. అనంతరం మంత్రి ఆధ్వర్యంలో మేయర్ కేక్ కట్ చేశారు. మంత్రి మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# నాలుగో రోజుకు చేరుకున్న ఆశా వర్కర్ల సమ్మె

సైదాపూర్, ప్రభాత వార్త:



వెన్కెపల్లి - సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఆశా వర్కర్లు చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న నిరసన నాలుగు రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు గుంటి పద్మ మాట్లా డుతూ... మా డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించే దాకా మా సమ్మె కొనసాగిస్తామని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. గురువారం నిరవధిక సమ్మెలో భాగంగా నాలుగవ రోజు సైదాపూర్ మండల కొత్త బస్టాండ్ ఆవరణలో ఆశా వర్కర్లు సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. నెలకు 18 వేల వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, పిఎఫ్, భీమా సౌకర్యం 5 లక్షలు, ఆశ వర్కర్లకు హెల్త్ కార్డులు, ప్రమాద భీమా బెనిఫిట్స్ ఐదు లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత వర్తింపజేయాలని, వీటితో కలిపి 18 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు గుంటి పద్మ, ఎర్రల శ్యామల, బత్తుల సుజాత, జెల్ల సూజాత, రాణి, ఇందిరా, మొలుగు అంజలి, బామండ్ల స్వరూప, అరుణ, మానస, లక్ష్మి, రాజేశ్వరి, కవిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# వైరల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో ఫాగింగ్ చేయాలి

**- ఎంపిపి మిట్టపల్లి విమల - సుదర్శన్**

మల్యాల, ప్రభాత వార్త:

వాతావరణ పరిస్థితిల మూలంగా ప్రజలు కండ్ల కలక, విష జ్వరాలు వంటి వివిధ రకాల జబ్బులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్యాల మండలం ఎంపిపి మిట్టపల్లి విమల - సుదర్శన్ కోరారు. గురువారం మట్లాడుతూ... మండలంలో ప్రస్తుత సీజన్ లో వర్షాలు అకాల వర్షాలు వంటి విపత్తులు జరుగుతున్నందున ప్రజలు వీటి బారి నుండి బయట పడేందుకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాల్సి న అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా వానాకాలం సీజన్ కనుక ఇంటి ఆవరణలో ఉన్న కుండీలు, కూలర్లతో పాటుగా విడిచిపెట్టిన స్థలాల్లో దాగిన మూలాలను తొలగించి ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుని ఉండాలని అన్నారు. అంతేకాకుండా వర్షాకాలం సీజన్ లో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని, ఇప్పటికే కండ్ల కలకతో పాటు వైరస్ వలన జ్వరాలు వ్యాపిస్తున్నాయని వీడి బారి నుండి తప్పించుకునేందుకు ముందస్తుగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని అన్నారు. కుండల్లో ఉన్నటువంటి చెత్త ఇంటి ఆవరణలో చెత్తను తొలిగించుకుని దోమల నివారణతో పాటు వైరల్ ఇన్ఫెక్షన్స్ రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అందులో భాగంగానే మల్యాల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణకి ఫాగింగ్ మిషన్లు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ సీజన్ లో ప్రత్యేకించి అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి చికిత్స పొందాలని అన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఫాగింగ్ చేయాలని ఎంపిపి కోరారు.

## భగత్‌సింగ్ జయంతి సందర్బంగా ఘనంగా నివాళులు

**-అర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భారత యువత గుండెల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి,బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన విప్లవవీరుడు,అతి చిన్న వయస్సులో ప్రాణాల సైతం తృణప్రాయంగా దేశం కోసం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు.యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లాఉపాధ్యాక్షులు వేముల పోచమల్లు,వేముల దేవరాజం,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,మ్యాన సుధాకర్,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,కస్తూరి లక్ష్మరెడ్డి,మడిషెట్టి మల్లేశం,వనమాల సత్యనారాయణ,బసెట్టి దుబ్బరాజం,ఎడమల వెంకట్‌రెడ్డి,సిరిపురం గంగారాం,గధసు భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ మండల, పట్టణ అధ్యక్షులకు సన్మానం

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన ఎన్ఎస్‌యుఐ మండల, పట్టణ అధ్యక్షులను జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, నూతన అధ్యక్షులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వారి ఎన్నికకు సహకరించి ప్రోత్సహించిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ కి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కసబోజుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, మైనార్టీ నాయకులు ఎండి. సలీం, కాంగ్రెస్ నాయకులు శంకర్, చిన్నింటి నాగేంద్ర, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌యుఐ మండల అధ్యక్షునిగా బొంకూరి కుమార్ నియామకం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షునిగా భీంపల్లి గ్రామానికి చెందిన బొంకూరి కుమార్‌ను ఎస్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ నియమించారు. ఈ సందర్భంగా బొంకూరి కుమార్ మాట్ల డుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించినందుకు బల్మూరి వెంకట్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో విద్యార్థుల పక్షాన ఉంటూ వారి సమస్యలపై పోరాడుతూ వారికి అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తన నియమకానికి సహకరించిన కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, హన్మకొండ జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సతీష్, ఎన్ఎస్‌యుఐ హుజు రాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్ కి, హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్, టిపిసిసి సభ్యులు కర్ర భగవాన్ రెడ్డికి, ఓబిసి రాష్ట్ర నాయకులు తవుటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా హుజూరాబాద్ కో కో ఆర్డినేటర్ వాసాల శ్రీనివాస్, భీంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కుక్కల ఓదెలు కి, వివిధ గ్రామాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హుజూరాబాద్ వార్త



## మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల మానాల గిరిజనుల తండాలలో గిరిజనుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీసంత్ సీవలాల్ మహారాజ్ తీజ్ ఆలయాల, భవన నిర్మాణం కోసం 67 లక్షల రూపాయలు మంజూరు చేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చిత్రపటానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దెగవత్ తిరుపతి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంపిపి గంగం స్వరూప మహేష్, వైస్ ఎంపిపి పిసరి భూమయ్య, గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి మానాల పరిధిలోని 8 గ్రామపంచాయతీలలోని 16 తాండాలకు కలిపి సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణం కోసం 67 లక్షల రూపాయలు మంజూరు చేసిన మంత్రి ప్రశాంత్ రెడ్డికి సిఎం కేసీఆర్ కు పాలాభిషేకం చేశారు. ఉమ్మడి మానాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన చేస్తున్న మంత్రి ప్రశాంత్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇస్తామని, సాయ శక్తుల పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మానాల సర్పంచ్, ఉప సర్పంచ్ లు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, గిరిజన తండాల పెద్ద మనుషులు, ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

శంకరపట్నం, ప్రభాత వార్త:



మండలంలోని ముత్తారం, కన్నాపురం, కాచాపూర్ తో పాటు వివిధ గ్రామాలలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పర్యటించి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం తాడికల్ గ్రామంలో సింగిల్ విండో వైస్‌చైర్మన్ నరహరి వెంకటరమణా రెడ్డి, మధుసూదన్ రెడ్డిల తల్లి మృతి చెందడంతో మృతురాలు మృతికి గల కారణాలు తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్, ఎంపిటిసి బుద్ధార్తి వరలక్ష్మి సంపత్, రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు కొరిమి తిరుపతి, నాయకులు కోడూరు వీరస్వామి, మొలుగూరి శ్రీనివాస్, వాడెపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వుతో ఆశ వర్కర్ల నిరసన

మల్యాల, ప్రభాత వార్త:



తమ డిమాండ్లను పరిష్క రించాలని కోరుతూ ఆశ వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గురు వారం మల్యాల మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చెవిలో పువ్వు పెట్టుకుని తమ నిరసనను తెలిపారు. పెరుగుతున్న నిత్యవసర ధరల మేరకు తమ పారితోషికం పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత, పెన్షన్ వంటి ఇతర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# నేడు ఉపాధి హామీ పనులపై 'ప్రజావేదిక'

**- స్పష్టత లేని నిబంధనలతో తలనొప్పి**

పాలకుర్తి, ప్రభాతవార్త.

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు సంబంధించి 1.12.2022 నుంచి 31.3.2023 వరకు జరిగిన పనులపై నేడు ప్రజావేదిక జరుగనున్నది. గ్రామాల వారిగా 20.09.2023 నుంచి 28.09.2023 వరకు గ్రామల సభలు నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో నేడు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించనున్నారు. సంవత్సరానికి ఒకసారి ప్రజావేదిక నిర్వహించాల్సి ఉన్నప్పటికీ మూడు సంవత్సరాల తరువాత నేడు ఈ ప్రజావేదికను నిర్వహించడంపై అటు అధికారుల్లో, ఇటు ప్రజాప్రతినిధుల ఆశ్చర్యం వ్యక్తమవుతుంది. 2020లో చేసిన పనులకు సంబంధించిన వాటి తాలుకు వివరాలు, పురోగతిపై నేడు చర్చించడంపై భిన్నాభిప్రాయలు వ్యక్తం అవుతున్నాయి. ఉపాధి హామీ పనులకు సంబంధించి, ప్రధానంగా మట్టి పనులు ప్రధాన భూమిక పోషిస్తుంటాయి. మూడు సంవత్సరాల తరువాత ఆ పనులకు సంబంధించినటువంటి ఆనవాళ్ళ ప్రస్తుతం లేకపోవడం గమనార్హం. మూడు సంవత్సరాలుగా కురిసిన భారీ వర్షాలకు, వరదలకు అప్పటి పనులు ప్రస్తుతం నామ రూపాలు లేకుండా పోయాయి. వాటికి సంబంధించినటువంటి పైన నేడు సమీక్షించడం ఆశ్చర్యం కలుగుతుంది. దీనికి తోడు ఇటీవల ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. కొత్తగా ఈ క్రీడా ప్రాంగణాలను అమలులోకి తీసుకు రావడంతో వాటికి సంబంధించినటువంటి ఏర్పాట్ల విషయంలో అధికారులకు స్పష్టత లేకుండా పోయింది. సర్పంచ్‌లకు కూడా ఈ తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు కొత్త కావడంతో వారికి కూడా ఈ విషయంలో ఖేదు అనుభవం ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పరికరాల విషయంలో కొంత మంది సర్పంచ్‌లు సుమారు 60 నుంచి 70వేల రూపాయల వరకు ఖర్చు పెట్టుకున్నారు. కానీ బిల్లులు మాత్రం 35 నుంచి 40వేల వరకు మాత్రమే అయినట్లు సమాచారం. అధికారుల ఒత్తిడి మేరకు గ్రామ అభివృద్ధే ధ్యేయంగా తాము వేల రూపాయలను ఖర్చు పెడితే తమకు బిల్లులు మాత్రం నష్టపరిచే విధంగా ఉన్నాయని సర్పంచ్‌లు ఆగ్రహంతో ఉన్నారు. నేడు జరిగే ఈ ప్రజావేదికలో ఈ విషయంపై పలువురు సర్పంచ్‌లు ప్రశ్నించే అవకాశాలు లేకపోలేదు. అలాగే క్రీడా ప్రాంగణాలకు సంబంధించిన సూచికల విషయంలో కూడా స్పష్టత లేకపోవడం పట్ల గ్రామ పంచాయతీలకు భారంగా మారింది. అన్ని గ్రామ పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాల పేరుతో భారీ హోర్డింగ్‌లు(సూచికల)ను ఏర్పాటు చేశారు. ఆ హోర్డింగ్‌ల వెనుకాల 7 పట్టీలు ఉండాలని, కానీ 8 పట్టీలు ఉన్నాయని ఆడిటింగ్ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో ఒక్కో గ్రామ పంచాయతీకి హోర్డింగ్‌ల విషయంలో 5వేల రూపాయల చొప్పన జరిమానా విధించినట్లు తెలిసింది. ఇన్ని అస్పష్టతల మధ్య నేడు ఈ ప్రజావేదిక జరుగనుంది.

# దొంగతనం చేసి పారిపోతుండగా చెరువులో పడి దొంగ మృతి

- **మహిళ మెడలో మంగసూత్రం అపహరణ**
- **సర్వారం గ్రామంలో చోటు చేసుకున్న ఘటన**
- **సంఘటన స్థలాన్ని గోదావరిఖని ఏసిపి**

ముత్తారం, ప్రభాతవార్త.





ఓ మహిళ మెడలో నుంచి మంగళసూత్రం అపహరించి, పారిపోయే ప్రయత్నంలో భాగంగా చెరువులో పడి ఈత రాక దొంగ మృతి చెందిన సంఘటన ముత్తారం మండలంలో గురువారం చోటు చేసుకుంది. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన బొంతల రాజ్‌కుమార్ (35) ఈ సంఘటనలో మృతి చెందాడు. ముత్తారం మండలం మచ్చుపేటకు బైక్‌పై వచ్చిన రాజ్‌కుమార్ ఆ గ్రామానికి చెందిన కంచర్ల పుష్పలత అనే మహిళ తన పొలం వద్దకు కాలినడకన వెళ్తుండగా, ఆమె మెడలోని మంగళ సూత్రాన్ని దొంగి లించే ప్రయ త్నం చేశాడు. దీంతో ఆమె కేకలు వేయగా, రాజ్‌కుమార్ బైక్ తో పారిపోయా డు. అక్కడి నుంచి సర్వారం గ్రామా నికి చేరుకున్నాడు. ఈ క్రమంలో బైక్‌లో పెట్రోల్ కోసమని గ్రామంలోని సజ్జన మమత కిరాణంకు చేరుకొని, పెట్రోల్ కావాలని అడిగాడు. దీంతో మమత పెట్రోల్ తీసుకు వచ్చి పోయగా, ఆమెకు 120 రూపాయలకు గాను 150 రూపాయలు రాజ్‌కుమార్ ఇచ్చాడు. చిల్లర డబ్బుల కోసం కిరాణంలోకి వెళ్లే క్రమంలో ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడును రాజ్‌కుమార్ అపహరించగా, దీంతో ఒక్కసారి మమత అరుపులు, కేకలు పెట్టడంతో చుట్టూ పక్కల వారు గమనించి, అక్కడికి వచ్చే క్రమంలో రాజ్‌కుమార్ పారిపోయాడు. అతన్ని గ్రామస్తులు వెంబడించగా, రాజ్‌కుమార్ చేసేదేమీ లేక పంట పొలాల మీదుగా, తప్పించుకునే క్రమంలో సమీపంలో ఉన్న చెరువులో దుకాడు. రాజ్‌కుమార్‌కు ఈత రాకపోవడంతో చెరువు నీటిలో మునిగి మృతి చెందాడు. గ్రామస్తులతో సమాచారం అందుకున్న ఎస్ఐ మధు సూదన్ రావు వెంటనే ఈవిషయాన్ని గోదావరిఖని ఏసిపి తులా శ్రీనివాస రావు, మంథని సిఐ గడిగొప్పుల సతీష్‌కు తెలియజేయగా, వారు అక్కడికి చేరుకొని, సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతునికి భార్య సింధూజ, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. మృతుడు రాజ్‌కుమార్‌పై ఇప్పటికే 10 కేసులు ఉన్నట్లుగా పోలీసులు తెలిపారు.

# పెద్దపల్లిలో మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**- ఎస్ఐ శ్రీధర్**

ఓదెల, ప్రభాత వార్త:




ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ లో గురువారం ఎస్ఐ ఎన్. శ్రీధర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... అక్టోబర్ 2 మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో రామగుండం కమీషనర్ రేమ రాజేశ్వరి ఆదేశాల మేరకు పెద్దపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువకులు పేర్లు నమోదు చేసుకుని ప్రతి ఒక్కరు అక్టోబర్ రెండో తేదిన పెద్దపల్లి జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజక వర్గ ప్రభారిగా క్యాతం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆసిఫాబాద్ కొమురం భీమం జిల్లా ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజక వర్గ బిజెపి పార్టీ ప్రభారిగా గోదావరిఖనికి చెందిన సీనియర్ నాయకులు క్యాతం వెంకట రమణ నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆసిఫాబాద్ ప్రభారిగా నియమించినందుకు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి, జాతీయ నాయకులు బండి సంజయ్‌కి, తన నియామకానికి సహకరించిన బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావుకు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్‌కు, జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామికి, పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు రావుల రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆసిఫాబాద్ అసెంబ్లీలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# పెద్దపల్లి వార్త

# బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి దాసరి ఎల్లయ్య నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా గోదావరిఖనికి చెందిన దాసరి ఎల్లయ్య నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆయనకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. పార్టీ విస్తరణకు పాటు పడటంతోపాటు పార్టీ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో ముందుండాలని ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. తనను నియమించినందుకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రచారం చేసి, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని అన్నారు.

# రూ.1.50లక్షల ఎల్ఓసి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన కె.రాయమల్లు అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన కుటుంబ సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం అందించాలని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌ను కోరగా, ఆయన వెంటనే స్పందించిన సిఎం సహాయ నిధి ద్వారా రాయమల్లుకు రూ.1.50లక్షల విలువజేసే ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో ఆయన వ్యక్తిగత సమాయకుడు నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి కె.రాయమల్లు కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. వైద్య ఖర్చుల కోసం అడిగిన వెంటనే సిఎం సహాయ నిధి ద్వారా ఎల్ఓసి మంజూరు చేయించిన జడ్పి చైర్మన్‌కు రాయమల్లు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామ పంచాయతీ వద్ద మందు డబ్బాతో నిరసన

చందుర్తి, ప్రభాతవార్త.





చందుర్తి మండల కేంద్రంలో మోతే మల్లయ్య లక్ష్మి అనే దంపతులు తమ ఇంటి ముందు రేకుల షెడ్డు స్తంభాలను గ్రామ పంచాయతీ వారు తొలగించారని బాధితులు క్రిమిసంహారక మందు డబ్బాతో గురువారం గ్రామ పంచాయతీ ముందు ఆందోళన చేపట్టారు. స్థానిక సర్పంచ్ సిరికొండ ప్రేమలత భర్త శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సిబ్బందితో సిమెంట్ స్తంభాలను పగలగొట్టించాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో చాలా ఇండ్లు రోడ్డుపైన ఉన్న పాలక వర్గం పట్టించుకోవడం లేదని, కక్ష సాధింపుతోనే తమ సిమెంట్ స్తంభాలను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

# అనాధ బాలున్ని ఆదుకోండి

చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన అనాధ బాలున్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ మేరకు కొలిమికుంట గ్రామానికి చెందిన కొమ్ము రాజయ్య గురువారం మృతి చెందడంతో వారికున్న కుమారుడు కొమ్ము నవదీప్ అనాధగా మిగిలారని ఆయనను ఆదుకోవాలని కోరారు. నవదీప్ తల్లి గత కొమ్ము అనసూర్య గత శనివారం చనిపోగా ఆరు రోజుల వ్యవధిలోనే నవదీప్ తల్లిదండ్రులను ఇద్దర్ని కోల్పోయి అనాధాగా మిగిలాడు. 12 సంవత్సరాల వయస్సు గల నవదీప్ తల్లిదండ్రులను కోల్పోయి దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టా డుతు న్నారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రింద కొమ్ము అన సూర్య ఆనారోగ్యంగా ఉంటే ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఒక లక్ష రూపాయల విలువగల



ఆక్సిజన్ మీటర్ ఇప్పించారని ఆలాగే ఆమే దహన సంస్కరాలకు పదివేల రూపాయలు నగదును అందించారని సర్పంచ్ తెలిపారు. ప్రస్తుతం నవదీప్ అనాధగా మిగిలారని ఆయనను ఆదుకునేందుకు పలువురు ముందుకు రావాలని కోరారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

చొప్పదండి ప్రభాతవార్త:



వ్యవసాయ మార్కెట్ కమిటి చొప్పదండి, రుక్మాపూర్ నాబార్డ్ గోదాంకు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శంకుస్థాపన చేశారు. ఈ మేరకు రుక్మాపూర్ లోని నాబార్డ్ గోదాంలకు 93 లక్షల 45 వేల నిధులతో నిర్మిత గోదాంలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సింగిల్ విండో ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, సర్పంచ్ చిలుక లింగయ్య, మార్కెట్ కమిటి ఛైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్ ఛైర్మెన్ చీకట్ల రాజశేఖర్, పాలక వర్గ సభ్యులు బైరగోని అనందం, గాండ్ల శ్రీనివాస్, దుబ్బాక మల్లేశం, దీటి మధు, ఏనుగు స్వామిరెడ్డి, ఉప్కెమల్ల మధు, తాళ్లపల్లి రాజమల్లు, మారం రాజు, తొడుపునూరి వెంకటేశం, నలుమాచు కాశీనాథం, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పైడిపల్లి అంజయ్య గౌడ్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ధర్మారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పైడిపల్లి అంజయ్య గౌడ్ ను సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. సర్వాయి పాపన్న గౌడ్ నియామకపు ఉత్తర్వుల కాపిని గురువారం అంజయ్య గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన పైడిపల్లి అంజయ్య గౌడ్ మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలు అప్పజెప్పిన సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులకు నాకు సహాయ సహకారాలు అందించిన గీతా కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి రాష్ట్ర, జిల్లా నాయకుల ఆదేశాలను పాటిస్తూ నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఇల్లందకుంట మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునిగా పసునూటి అన్వేష్


ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండల ఎన్ఎస్ యూఐ అధ్యక్షునిగా మల్లన్నపల్లె గ్రామానికి చెందిన పసునూటి అన్వేష్‌ను ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ నియమించారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించినందుకు ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే కాలంలో విద్యార్థుల పక్షాన ఉంటూ వారి సమస్యలపై పోరాడుతూ వారికి అండగా ఉంటానని తెలిపారు. నా నియాకానికి సహకరించిన ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారావుకి, కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు అనిల్ కుమార్‌కి, ఎన్ఎస్‌యూఐ హుజురాబాద్ అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్‌కి, టిపిసిసి సభ్యులు కర్ర భగవాన్‌రెడ్డికి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్యకు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా, వివిధ గ్రామాల అధ్యక్షులకు, పార్టీ సీనియర్ నాయకులకు, అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గూడురులో ఆయుష్మాన్ భవ హెల్త్ మేళా..

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడురు గ్రామంలో సర్పంచ్ అంకతి సాంబయ్య, డాక్టర్ మాధవి, సూపర్‌వైజర్ వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా హెల్త్ మేళ కార్యక్రమం నిర్వహించారు. గూడురు గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి డెంగ్యూ, మలేరియా, జ్వరాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని డాక్టర్ మాధవి తెలిపారు. డాక్టర్ల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు హెచ్‌బి, బిపి, మలేరియా, డెంగ్యూ, రక్త పరీక్షలు చేయడం జరిగింది. షుగర్ పరీక్షలు నిర్వహించి తగిన మందులు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంకతి సాంబయ్య మాట్లాడుతూ గ్రామంలో ఆయుష్మాన్ భవ హెల్త్ మేళ కార్యక్రమంను ప్రజలందరూ వినియోగించుకుని, ఆరోగ్య పరమైన సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ హెల్త్ మేళాలో పరీక్షలు చేయించుకుని డాక్టర్ ఇచ్చిన సలహాలు, సూచనలు మేరకు మందులు సకాలంలో తీసుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, సూపర్‌వైజర్ వెంకటరమణ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రాజ్ కుమార్, గోవర్ధన్, రాము, ఏఎన్ఎంలు శశికళ, లావణ్య, ఆశా వర్కర్లు, జ్యోతి, పద్మ, కవిత, పెషంట్లు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ లను పరిశీలించిన ఏసిపి..

వీణవంక, ప్రభాత వార్త:
రాష్ట్రంలో త్వరలో జరగబోయే శాసన సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గురువారం వీణవంక మండల కేంద్రంతో పాటు నర్సింగాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని పోలింగ్ బూత్‌ల గదులను హుజురాబాద్ ఏసి పి జీవన్‌రెడ్డి పరిశీలించారు. ఆ యన వెంట వీణ వంక ఎస్ఐ ఆసిఫ్ లు ఉన్నారు.



# చొప్పదండి వార్త



## గంగాధర మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ పదవికి రాజీనామా

గంగాధర ప్రభాతవార్త:



చొప్పదండి నియోజక వర్గంలో గంగాధర మండల వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మెన్ సామంతుల శ్రీనివాస్ తనకు బిఆర్ఎస్‌పార్టీలో సముచిత స్థానం దక్కలేదని వైస్ ఛైర్మెన్ పదవికి గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డు లో జరుగుతున్న పలు అభివృదినద కార్యక్రమాలు చెపట్టిన సందర్భంగా తనను ఆహ్వానించ కుండానే ఎలాంటి సమాచారము ఇవ్వకుండనే పనులు ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ కాలం నుండి పార్టీ కోసం ఆహర్నిశలు కష్టపడిన పార్టీలో ఎలాంటి స్థానం ఇవ్వకపోవడం శోచనీయంగా ఉందన్నారు. స్థానిక నేతకు సమాచారం ఉన్నప్పటికి తనను గుర్తించకపోవడం బాధకరమని ఆరోపించారు. ఇకనుండి అయినా పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులకు సముచితస్థానం కల్పించాలని అన్నారు. తన మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా శేఖర్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన శేఖర్‌ను బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఉత్తర్వులనుఅ ందజేశారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలనుసోషల్ మీడియా ద్వారా ప్రజలకు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్బంగా నూతనంగా నియామకం అయిన శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెపడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లి తనవంతు కృషి చేస్తారని తెలిపారు.

## నేడు జ్ఞాన సరస్వతి ఆలయంలో అన్నదానం

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్బంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చడంతో పాటు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు ఆలయ అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లుతెలిపారు. ఉదయం అబిషేకం అనంతరం ప్రత్యేక పూజలు మద్యాహ్నాం ఒంటిగంటకు అన్నదానం, సాయంత్రం 6 గంటలకు పల్లకి సేవా, ఉంజల్ సేవా ఉంటాయని తెలిపారు. ఆలయ అభివృద్ధి దాతలు, జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు, భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు కోరారు.

## సర్పంచ్ కుమారుడు జ్వరంతో మృతి

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం కొండపాక గ్రామ సర్పంచ్ ఆవాల అరుంధతి గిరిబాబు కుమారుడు దీక్షిత్ (8) గత నాలుగు రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో, జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స అనంతరం తగ్గకపోవడంతో రెండు రోజుల క్రితం హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లుగా గ్రామ ఉప సర్పంచ్ రాజ్ కుమార్ తెలిపారు. దీక్షిత్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రూ.90,116 ధర పలికిన నవోదయ గణేష్ మండలి లడ్డూ వేలం

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో లడ్డూ వేలానికి అత్యంత ప్రధాన్యత ఉంటుంది. ప్రతీ యేటా వేలం పాడి గణేషుడి లడ్డూని దక్కించుకుంటారు. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న లడ్డూను దక్కించుకుంటే సిరి సంపదలు, ఆయురారోగ్యాలు దక్కుతాయని భక్తులు విశ్వాసం. అయితే కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామంలోని నవోదయ గణేష్ మండలి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూ వేలం ఏకంగా రూ. 90,116 ధర పలికింది. నవోదయ గణేష్ మండలిలో తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణేష్ లడ్డూకి మండలి నిర్వాహకులు వేల పాట ప్రారంభించగా లడ్డూ



వేలంలో పలువురు పోటీ పడ్డారు. చివరిగా ఎల్లాకుల రాజు అనే వ్యక్తి 90,116 రూపాయలకు లడ్డూను దక్కించుకున్నాడు.

# హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ



కాగజ్‌నగర్, ప్రభాతవార్త :
కాగజ్‌నగర్ పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక శోభాయాత్రకు విచ్చేస్తున్న గణనాథులకు స్వాగతం పలుకుతూ ముందుగా గణనాథుడికి పూజలు చేసి అనంతరం శోభయాత్రకు విచ్చేస్తున్న భక్తులకు ప్రసాద వితరణ గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, కమిటి సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా అధ్యక్షుడు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయ, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ శివగౌడ్, రాజేందర్ జంజోడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం



కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :
కాగజ్‌నగర్ మండలంలోని ఆయా గ్రామాల్లో తొమ్మి రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు గురువారం నిమజ్జనానికి తరలాడు. మండలంలోని వివిధ గ్రామాల్లోని మండపాల్లో కొలవై గణనాథుడిని దర్శించుకునేందుకు గురువారం సాయంత్రం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అంతకు ముందు ఆయా గణేష్ మండపాలలో ప్రతిష్టించి వినాయక మండపాలలో అన్నదానం చేశారు. అనంతరం ప్రత్యేక వాహనాలను అలంకరించి ఆట పాట, మహిళలు, యువతీ యువకులు, చిన్నారుల నృత్యాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం సమీపంలోని వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

# మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో చేరికలు

**బిఆర్ఎస్‌లో చేరిన బిజేపీ నాయకులు పోదెం క్రిష్ణ ప్రసాద్**

మంగపేట సెప్టెంబర్28, ప్రభాతవార్త
ములుగు జిల్లా కేంద్రంలో మంత్రుల సమావేశానికి హాజరైన వైద్య ఆరోగ్య శాఖా, ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు, పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో
గురువారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మంగపేట మండలానికి చెందిన



కోమటిపల్లి, తొండ్యాల లక్ష్మీపురం, గ్రామాల నుండి సుమారు 50మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిలో ముఖ్యంగా పోదెం క్రిష్ణ ప్రసాద్(రైటైర్డ్ టీడబ్యూటియూ) ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బిజేపీ మోర్చా జిల్లా అధ్యక్షులు జబ్బ సమ్మయ్య, కారుబోతుల ఏకాంబ్రం, బిజేపీ మోర్చా మండల అధ్యక్షులు కల్వీ రామక్రిష్ణ వీరు మంగపేట మండలం ను ండి బిఆర్ఎస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మీనారాయణ, పీఏసిఎస్ చైర్మెన్ తోట రమేష్, జిల్లా పార్టీ నాయకులు వత్సవాయి శ్రీధర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడాపోటీలు



కాగజ్‌నగర్, ప్రభాతవార్త :
కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి క్రీడా పోటీలో నిర్వహించినట్లు జిల్లా పాఠశాలల క్రీడల ప్రధాన కార్యదర్శి పి.సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రో బాల్ 14,17 సంవత్సరాలు కలిగిన బాల బాలికలు మొత్తం 150 మంది, స్కాటింగ్‌లో అండర్ 11,14,17 విభాగాల్లో బాల బాలికలు 60 మంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఫాతిమా కాన్వెంట్ ప్రిన్సిపల్ సిస్టర్ సాఫల్య ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ఫాతిమాకాన్వెంట్ ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువత భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి



వాంకిడి, ప్రభాతవార్త :
బ్రిటీష్ ప్రభుత్వం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన విప్లవ వీరుడు షహీద్ భగత్ సింగ్ అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) వాంకిడి మండల కార్యదర్శి వడ్లూరి శ్రీకాంత్ అన్నారు. భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత తమ వాక్ స్వతంత్రం, హక్కులు, ఉద్యోగాలు, ఉపాధి కోసం పోరాడాలి అని పిలుపునిచ్చారు. యువత రాజకీయ పార్టీల మాయలో పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. ఉజ్వల భారత దేశ భవిష్యత్తు కోసం కళలు కవి, కులం మత్తులో మునగకుండా మా దేహం ముక్కలైన దేశం ముక్కలు కానివ్వం అన్న భగత్ సింగ్‌లా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల కార్యదర్శి వడ్లూరి శ్రీకాంత్ సహాయ కార్యదర్శి ఇగురపు సునిల్, ఇగురపు అవినాష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడ గ్రామంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు భూమి పూజ

పర్వతగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త
కల్లెడ గ్రామంలో వర్ధన్నపేట శాసన సభ్యులు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరూరి రమేష్ ఆదేశానుసారం గురువారం లబ్ధిదారులకు మంచి ముహూర్తం కావడంతో గ్రామంలోని గృహలక్ష్మి పథకం 16 మంది లబ్ధిదారులకు ముగ్గులు పోసి మరియు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సంపెల్లి శోభ పరమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ చేనూరి సోమయ్య, చిరుత విజయ్, గ్రామంలోని గృహలక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మధ్యాహ్న బోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరోదిక సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలకు మధ్యాహ్న బోజనాన్ని వండి పెడుతున్నటువంటి కార్మికులకు కనీస వేతంన లేక వారికి వంట బిల్లులు రాక ఆరె నెలలు గడుస్తున్న రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి గత అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.3000 ఇస్తానని వాగ్దానం చేసినప్పటికీ నేటికి ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని కోడిగుడ్డుకు అదనంగా బిల్లు చెల్లించాలని, వంటకు అవసరమైన గ్యాస్‌ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా



చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిచాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాలు, అమ్మని వెంకటమ్మ, ధనలక్ష్మి, సరస్వతి, శ్రావణి, మానస, గోవిందమ్మ, సైదమ్మ, సాలమ్మ, రోషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు ఇరవై ఒక్కవేలు ఇవ్వాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ప్రతినెల రూ. 21 వేల వేతనం చెల్లించాలని ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అద్యక్షురాలు నకిరేకంటి కవిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహిస్తున్న 4వ రోజు నిరవదిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా తో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. అర్హత కలిగిన వారికి ఏఎన్ఎం జిఎన్ఎంగా ప్రమోషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షురాలు గోవర్ధనమ్మ ఆశాలు, కేజ రాణి, ఆర్ సుజాత, ఎల్ జ్యోతి, సైదమ్మ, సబిత, ఇందరి, సుమలత, త్రివేణి, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

ఆలేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు పురస్కరించుకొని గురువారం రోజున ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆద్వర్యంలో ఎస్టీ హాస్టల్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ భగత్‌సింగ్ 22 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు అని బారతదేశానికి స్వాతంత్ర వస్తే కేవలం తెల్ల దొరల పాలన పోయి నల్ల దొరల పాలన వస్తుందని అందుకే బారతదేశ అభివృద్ధి పథంలో నడవాలంటే సోషలిస్ట్ మార్గమే శరణ్యమని నమ్మి తను జైలులో ఉండి కకూడా కారల్ మార్క్స్ రచనలు చదివే వాడని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, ఎస్ఎఫ్ఐ



మండల అద్యక్షులు కందుల నాగరాజ్, ఉపాద్యక్షులు కంతి విక్రమ్, నాయకులు కాముని ప్రణయ్, రాజు, డివైఎఫ్ఐ నాయకులు వడ్డమాను, విప్లవ్, తాడిపల్లి ప్రశాంత్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

మునగాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రానికి చెందిన గొట్టిపర్తి వెంకయ్య ఈ మధ్యకాలంలో అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగింది. బాధిత కుటుంబానికి మునగాల మండల కేంద్రానికి చెందిన శాలివాహన వెల్ఫేర్ సొసైటీ గురువారం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సిరికొండ అంతయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి శాలివాహన కులస్తులు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తున్నామని ఇప్పటివరకు మూడు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహామాయం అందించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సబ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# డ్రోన్‌ల వినియోగంపై అవగాహన

త్రిపురారం,28సెప్టెంబర్,ప్రభాతవార్త:



వ్యవసాయ రంగంలో సాంకేతికతను వినియోగించుకుని పెట్టుబడులను ,సమయాన్ని ఆదా చేసుకోవచ్చని కంపసాగర్ వ్యవసాయ పరిశోధనస్థానం అధి పతి ఎన్.లింగయ్య అన్నారు. మండలంలోని జి.అన్నారం గ్రామంలో డ్రోన్‌లతో పురుగు మందు పిచికారి విధానంపై రైతులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరోజురోజుకూ డ్రోన్‌ల వినియోగం పెరుగుతుందని ,వాటి వినయోగంవల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణానికి పురుగుల మందు పిచికారి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిలుక సుభాష్‌రెడ్డి, శాస్త్రవేత్తలు శ్రీధర్, శివప్రసాద్, రైతులు ,తదితరులు ఉన్నారు.

# నేడు ఎమ్మెల్యే భగత్ పర్యటన

త్రిపురారం,28సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలలో శుక్రవారం సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొననున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి.నరేందర్, పామోజు వెంకటాచారిలు తెలిపారు. గురువారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మద్యాహ్న 1:30కు దుగ్గేపల్లి ,గుంటిపల్లి వయా జి అన్నారం బిటి రోడ్డు పనుల శంకుస్థాపన చేయనున్నట్లు,అదేవిదంగా ,సాయంత్రం రాజేంద్రనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం,అనంతరం బొర్రాయి పాలెం సిసి రోడ్ల ప్రారంభోత్సవం, అప్పలమ్మగూడెం,డొంక తండా బిటిరోడ్డు పనులకు శంకుస్థాపన, సిసిరోడ్లు, స్మశానవాటికల ప్రారంభోత్సవం కార్యక్రమం, లోక్యాతండాలో సిసి రోడ్డు పనుల ప్రారంభం, రాగడప, కాపువారిగూడెం బిటిరోడ్డు పనుల శంకుస్థాపన, అదేవిదంగా లక్పతి తండాలో ,సత్యంపాడు తండాలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాన కార్యక్రమం ఉన్నట్లు వారు తెలిపారు. ప్రజా ప్రతినిధులు ,పార్టీ నాయకులు,కార్యకర్తలు అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొనాలని కోరారు.


# మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత

.త్రిపురారం,28సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ అయిన త్రిపురారంలోని ప్రధాన వీధులతో పాటు అన్ని శివారు కాలనీలలో మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం బ్రహ్మంగారి గుడి నుండి గ్రామం చివరి వరకు గల ప్రధాన రహదారి సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఏమాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అడవిదేవులపల్లి రోడ్డు రెండవ దశ పనులతో ప ఆటు గ్రామ పంచాయతీలోని 14వార్డులలో అవసరం అవసరం ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజి పనులను ఎమ్మెల్యే నోముల భగత్ సహకారంతో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అద్యక్షులుగా గ్యాదపాక దీప

ఆలేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రం కొల్లూరు గ్రామానికి చెందిన గ్యాదపాక దీపకు ఆలేరు మండల మహిళా అద్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు నీలం పద్మ ఆలేరు ఇందిరా కాంగ్రెస్ భవనంలో గురువారం రోజున నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు ఎగ్గిడి శ్రీశైలం, నీలం వెంకటస్వామి, ఎండీ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన కొరకు గ్రామ కమిటీల ఏర్పాటు

ఆలేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:




ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన కొరకు, గ్రామ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు, రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి, వీరేశం కోకన్వీనర్ మొరిగాడి చంద్రశేఖర్ అన్నారు. క్లాత్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రైల్వే గేట్ వద్ద అసోసియేషన్ అధ్యక్షులు బేతి నర్సింహులు, జిల్లా నాయకులు బేతి కృష్ణ, హరి, బాంబే, రవి, చోల్లేటి ప్రకాష్, అంబటి, జగన్, కీర్తి పవన్, దీక్షలో కూర్చున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయని కార్యాచరణ ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పక్ష కమిటీ సభ్యులు ఆర్. జనార్దన్, అయిలీ సత్తయ్య, వెంకటేష్, సముద్రాల సత్యం, బెజాడి కుమార్, మొరిగాడి శ్రీశైలం, తుంగ కుమార్, కెమిడి ఉపలయ్య, గ్యార నరేష్, కొల్లూరు రాజయ్య, నల్ల మాస తులసయ్య, పద్మ, సుదర్శన్, ఎండి సలీం, పేరేపు రాములు, సంఘీ, నవీన్, నెమలి అంజిబాబు, గానగని మల్లేశం, జర్నలిస్టులు తోట మల్య్య, యేలుగుల కుమారస్వామి, చింతగింది కృష్ణ, దాసి శంకర్, గుండు మదుసుదన్ సభ్యులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు సంఘీబావం తెలిపిన జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు ఆలేరు తహసీల్దార్ కార్యాలయం వద్ద టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపాద్యక్షులు జనగాం ఉపేందర్‌రెడ్డి సంఘీబావం తెలిపి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడిల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, కౌన్సిలర్ చింతలపాణి సునీత శ్రీనివాస్, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్, సింగల్‌విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, ఉప్పలయ్య, జిల్లా మహిళా అద్యక్షులు నీలం పద్మ, మండల అద్యక్షులు గ్యాదపాక దీప, పట్టణ అద్యక్షులు పాము అనిత, కొల్లూరు గ్రామ అద్యక్షులు శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుని ఆశీస్సులు అందరికి ఉండాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా

మంథని - ప్రభాతవార్త

విఘ్నాలు తొలగించే వినాయకుని ఆశీస్సులు అందరిపైన ఉండాలని బిఆర్ఎస్ రా ష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. గురువారం మంథని పట్టణంలోని పలు వినాయక మండపాల్లోని వినాయకులను దర్శించుకుని పూజలు చేశార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండేవిధంగా భగవంతుడు అందరిని చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మంథని పట్టణంలోని మహాబల యూత్, బంబలోనాథ్ యూత్,శివాజీ సేనా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకులను దర్శించుకుని నిర్వాహకులకు విరాళాలు అందించారు. ఈ



సందర్భంగా నిర్వాహకులు నారాయణరెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార ్యక్రమంలో యూత్ సభ్యులు వెంకటరెడ్డి, రిత్విక్,రాము, పవన్, సైనిక్, రాజు, కుమార్, తరుణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షునికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించండి

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డికి నిజామాబాద్ జిల్లా అర్మూర్ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించేలా అధిష్టానం చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం తెలంగాణలోని అన్ని జిల్లాల కిసాన్‌సెల్ చైర్మన్లు పార్టీ అధిష్టానానికి వినతిపత్రాలు అందించారు. దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేదర్‌రెడ్డితో పాటు 31జిల్లాల కిసాన్‌సెల్ చైర్మన్లు పాల్గొని కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డిలతో పాటు గాంధీభవన్‌లో అందుబాటులో ఉన్న కాంగ్రెస్ పెద్దలకు వారు వినతిపత్రం



అందించారు. ఈ కార్యక్రమంలో 31జిల్లాల కిసాన్‌సెల్ చైర్మన్లు పాల్గొన్నారు.

# ఎన్నికలు వస్తేనే మంత్రికి అభివృద్ధి పనులు గుర్తుకు వస్తాయి

### ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జీ కటకం మృత్యుంజయం

### వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారిగా పార్టీలో చేరిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎన్నికలు వస్తేనే మంత్రి కెటిఆర్‌కు అభివృద్ధి పకులు గుర్తుకు వస్తాయని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఎలక్షన్ ఇంచార్జ్ కటకం మృత్యుంజయం ఆరోపించారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అతిధి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెరువులు, అప్పర్ మానేరు ప్రాజెక్టును తమ హాయంలో నింపామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఇప్పటీవరకు 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేయని మంత్రి కెటిఆర్ తన బావయిన హరీష్‌రావుకు సంబంధించిన 11,12, ప్యాకేజీల ద్వారా మిషన్ కాకతీయ ద్వారా నీటిని మళ్లించుకున్నారని ఆరోపించారు. సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన 9వ ప్యాకేజీని మంత్రి మర్చిపోవడం దురదృష్టకరమన్నారు. 9 ఏళ్లుగా నిధులు, నియామకాలు అని కల్లబొల్లి కబుర్లు చెబుతూ పబ్బంగడుపుతున్నారని మండిపడ్డారు. పోలీస్ ఉద్యోగాలు మినహా ఇప్పటీ వరకు రాష్ట్రంలో నిరుద్యోగులకు ఏ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, దుయ్యబట్టారు. 9ఏళ్ల కాలంలో గంభీరావుపేట-లింగన్నపేట హై లెవల్ వంతెన గుర్తుకు రానిది మరో రెండు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని తెలిసి వంతెనకు శంఖుస్థాపన చేశారన్నారు. ఇన్ని రోజులు ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 118 నియోజకవర్గాలలో కేజీ టు పీజీ ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. ఒక నాయకుడి కుమారుడికి లబ్ది చేకూర్చడానికి కాంట్రాక్టర్ పనులు అప్పగించారని ఆరోపించారు. ఒక వ్యక్తికి మూడు కోట్ల రూపాయల లాభం చేకూర్చరని విమర్శించారు. అందులో చాలా వరకు పాత బిల్డింగ్‌కు మరమ్మత్తు పనులు చేశారన్నారు. రాష్ట్ర మంత్రిగా కెటిఆర్ నియోజకవర్గానికి చేసింది ఏమిలేదని గత 30 సంవత్సరాల క్రితమే పార్టీరాజం మంత్రిగా ఉండి మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి, జూనియర్ కళాశాలను మంజూరు చేశారని గుర్తుచేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేకల కమలాకర్, గోపగారి లక్ష్మినారాయణగౌడ్ , లక్ష్మీపురం ప్రకాష్‌గౌడ్, శంకర్, వేషాల వెంకటి, దేవరాజ్‌గౌడ్, కుర్ల దేవరాజు, బాబు, దేవరాజు, ఎగదండి రాజేందర్‌లు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు.

# కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షునిగా కర్రే ఉపేందర్ గౌడ్ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ కల్లుగీత కార్మిక సంఘం ఎన్నికలను గురువారం కో కో ఆపరేటర్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ ఆఫీసర్ దశరధ ఆధ్వర్యంలో నిర్వహించారు. కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షునిగా కర్రే ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షునిగా నారా నాగరాజు గౌడ్, కార్యదర్శిగా నారా నర్సింహులు గౌడ్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కర్రే ఉపేందరన గౌడ్ మాట్లాడుతూ.. ఎల్ల వేళల గౌడ కులస్తులకు అండగా ఉంటానని తెలిపారు.

# మానకొండూర్‌లో రెండోరోజు ముగిసిన గణేష్ నిమజ్జనం

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ చెరువులో గణేష్ నిమజ్జనం గురువారం మధ్యాహ్నాం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు తొమ్మిదిరోజులపాటు ప్రత్యేక పూజలు చేసి గణేష్ నిమజ్జనానికి డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ర్యాలీగా నిమజ్జనానికి తరలి వెళ్లారు. మానకొండూర్ చెరువులో బుధవారం సాయంత్రం నుండి మొదలైన గణేష్ నిమజ్జనం గురువారం మధ్యాహ్నాం వరకు ముగిసింది. కరీంనగర్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీ గణేష్ విగ్రహాలు తరలివచ్చాయి. మానకొండూరు చెరువువద్ద భారీ రెండు క్రేన్లు ఏర్పాటుచేశారు. నిమజ్జనం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. మనాకొండూర్ చెరువులో భారీ విగ్రహాలు 620, చిన్న విగ్రహాలు 710నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు.



# మంథని వార్త

# నేడు సహాకార సంఘం సర్వసభ్య సమావేశం

మంథని - ప్రభాతవార్త

మంథని సహాకార సంఘం సర్వసభ్యసమావేశం 29వ తేదీ శుక్రవారం సంఘం కార్యాలయం భవనంలో నిర్వహించనున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘం జమ ఖర్చులు, బడ్జెట్ ఇతర అంశాల పైన చర్చించి తీర్మాణించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సంఘం పాలకవర్గం సభ్యులు, రైతులు, మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కెటిఆర్ పర్యటన పురస్కరించుకుని నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో అఖిలపక్షం నాయకులు గురువారం మంత్రి కెటిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కెటిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో జరిగిన అవకతవకలను కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లే నేపథ్యంలో నాయకులను అరెస్టు చేయడం విచారకరమన్నారు. కార్యక్రమంలో అఖిలపక్షం పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఎదుట డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఆందోళన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ లబ్దిదారులు గురువారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అర్హులను కాకుండా అనర్హులకు ఇండ్లు కేటాయించారని మండిపడ్డారు. తక్షణం అర్హులకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామి ఇవ్వడంలో లబ్దిదారులు శాంతించి ఆందోళనను విరమించారు.

# నీటిసంపులో పడి వ్యక్తి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



అతిగా మధ్యం తాగి మధ్యం మత్తులో ఇంటిసమీపంలోని నీటిస ంపులో పడి మానకొండూర్ గ్రామా నికిచెందిన మండల రాజయ ్య(45 )అనే వ్యక్తి మృతిచెందినట్లు మానక ొండూర్ సీఐ రాజ్‌కుమార్ గురువరాం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ గ్రామానికిచెందిన మండల రాజయ్య అతిగా మధ్యం తాగి తాగిన మత్తులో ఇంటిసమీపంలోనే ఉన్న నీటిసంపులో పడి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఇంటికి రాకపోవడంతో బంధువులు రాజయ్య కోసం వెతుకుతుండగా నీటిసంపులో పడి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. తన భర్త గతకొంతకాలంగా మధ్యానికి బానిసై అతిగా మధ్యం తాగి కాలుజారి నీటిసంపుల్లో పడి మృతిచెందనట్లు మృతుని భార్య భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర కష్టాలు

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్





**ధర్మపురి,ప్రభాతవార్త :** గత కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని,వాటిని గుర్తు చేసుకుంటే తిరిగి కాంగ్రెస్‌పార్టీకి ఎవరు ఓటు వేయరని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ధర్మపురి మండలం దమ్మన్నపేట,రాజారం గ్రామంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం పర్యటించి పలు వీధులను సందర్శించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రికి ఆయా గ్రామాల్లో బారాసా కార్యకర్తలు,ప్రజలు స్వాగతం పలికారు.అలాగే ఆయా గ్రామాల్లో రూ.7.30 కోట్ల నిధులతో నిర్మించ తలపెట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో వ్యవసాయం దండగ అని చెప్పుకునే రోజుల నుండి ప్రస్తుత భారతంలో వ్యవసాయం ఒక పండుగ అని రుజువైందని అన్నారు.గత కాంగ్రెస్ పాలనలో విద్యుత్ సరఫరా ఎప్పుడు ఉంటుందో తెలియక రాత్రి వేళల్లో సైతం రైతులు తమ పొలాల్లో పడిగాపులు కాయాల్సి వచ్చేదని విమర్శించారు.గత కాంగ్రెస్ పాలనలో రైతులు పడ్డ కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ భారాసా అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.ఒకవైపు ముఖ్యమంత్రి కెసిఆర్ 24 గంటల కరెంటు సరఫరా అందిస్తే, కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి తెలంగాణపై విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో తిరిగి భారాసాను గెలిపించుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలపై ఉందని అన్నారు.అనంతరం ధర్మపురిలో నిర్వహించిన గణపతి నిమజ్జనోత్సవ కార్యక్రమంలో పాల్గొని,నిమజ్జనోత్సవాలను ఉద్దేశిస్తూ నంది విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన స్వాగత వేదికపై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ,ఆయా గ్రామ సర్పంచులు, బారాసా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## నిమజ్జనం సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్





**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** పట్టణంలో మానేరు తీరంలో నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పి తగు సూచనలు తెలిపారు. గణేష్ విగ్రహాల నిమజ్జనంలో బందోబస్తులో ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బందికి సూచనలు చేశారు. మానేరు తీరంలో విగ్రహాలు వేసే సమయంలో చిన్న పిల్లల్ని చెరువు దగ్గర పంపరాదని,విగ్రహాలు వేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలో విగ్రహాల శోభ యాత్ర బందోబస్తును పర్యవేక్షిస్తూ ప్రధాన కూడల్ల వద్ద అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ట్రాఫిక్ అంతరాయం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# జిడికె 2వ ఇంక్లయిన్ మోరీని సందర్శించిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** వర్షాలు వచ్చినప్పుడు గోదావరిఖని పలు కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు జిడికె 2వ ఇంక్లయిన్ మోరీ వద్ద అధిక మొత్తం నీరు నిల్వ ఉండి వాహన రాకపోకలకు ఇబ్బంది తలెత్తుతున్న దృష్ట్యా, దాని పరిష్కార మార్గ అన్వేషణలో భాగంగా ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అధికారులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. వెంటనే జిడికె 2వ ఇంక్లయిన్ మోరీ వద్ద వర్షపు నీరు నిల్వ ఉండకుండా, వరద నీరు వచ్చినప్పుడు అక్కడ నిల్వ ఉండకుండా వెళ్లే విధంగా తగిన మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. తదనంతరం జనగామ గ్రామం సందర్శించి, గతంలో కురిసిన భారీ వర్షాలతో గోదావరి వరద ఉధృతి కారణంగా దెబ్బ తిన్న జనగామ గ్రామంలోని శివాలయం నుంచి గోదావరి నదికి వెళ్లేసిసి రోడ్డు మధ్యలోని కొట్టుకుపోయిన కల్వర్ట్‌ను పరిశీలించారు. కల్వర్ట్ దెబ్బతినటం వలన గ్రామ ప్రజలు వ్యవసాయం పనులకు వెళ్లే రైతులు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నందున దీనిని వెంటనే తగిన మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం సివిల్ నాగేశ్వర రావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.



## మంత్రి కొప్పులకు ఎండపల్లి మండల ఆశావర్కర్ల వినతి

**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా ఎండపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్నారు.గురువారం ఉదయం మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎండపల్లి మండల రెవెన్యూ కార్యాలయం వద్దకు రాగా ఆశావర్కర్లు ఆయనకు వినతిపత్రం అందించారు.తెలంగాణ ఆశా వర్కర్స్ సీఐటియు యూనియన్ జగిత్యాల జిల్లా కమిటీ ఆదేశాల మేరకు సోమవారం నుంచి ఎండపల్లి మండల ఆశాలు నిరవధిక సమ్మెకు శ్రీకారం చుట్టారు.ఆశా కార్యకర్తలకు స్థిర వేతనం రూ.18 వేలు చెల్లించాలని,పిఎఫ్,ఇయస్ఐ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని,ఆరోగ్య కార్డులు ఇవ్వాలని,పదవి విరమణ ప్రయోజ నంగా రూ.5 లక్షలు ఇవ్వాలని,ప్రమాద భీమా సౌకర్యంగా రూ.5 లక్షలు ఇవ్వాలని పారితోషికేతర పనులు అంశాలతో చేయించ రాదని,పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ విడుదల చేయాలని,32 రకాల నమోదు పేర్లను ప్రభుత్వమే అచ్చు వేయించి సరఫరా చేయాలని,ప్రసూతి సెలవులు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నింటిని వర్తింపజేయాలని,తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఎఎన్ఎం,జిఎన్ఎంల పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్‌తో సౌకర్యం కల్పించాలని,వెయిటేజి మార్కులు నిర్ణయం చేయాలని,మట్టి ఖర్చులుగా రూ.50 వేలు చెల్లించాలని టిబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని,క్షయ,కుష్టు వ్యాధి,కంటి వెలుగు వంటి తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని,కుష్టు వ్యాధి సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరిం చాలని,వాలంటీర్లను ఏర్పాటు చేయాలని,ఆశాలకు పనిభారం తగ్గించాలని,జాబ్ చార్టులను చేయాలని,జూలై 14,2021 నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సీ ఎరియర్స్ వెంటనే చెల్లించాలని,కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన కరోనా ప్రమాద అలవెన్సులు నెలకు వెయ్యి రూపాయల చొప్పున 16 నెలల బకాయి డబ్బులు తక్షణమే చెల్లించాలని,ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఏక రూప దుస్తులు ధాన్యాతతో కూడిన వాటితో 18 డిమాండ్లు ఉన్నాయి.ఎండపల్లి మండలానికి చెందిన మొత్తం 22 మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీరాములపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక

- నేరవేర్చిన మంత్రి కొప్పులకు సన్మానం

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



ఎండపల్లి మండ లం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ గ్రా మం పేరు శ్రీరాము లపల్లి గ్రామంగా మార్చినందుకు గు రువారం ఎండపల్లి తహశీల్దార్ కార్యాల యం ముందు ఆ గ్రామ ప్రజలు సాంఘీక శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సన్మానించారు.ఈ మార్పుకు జీవో రావడంతో శ్రీరాములపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక సాధనకు కృషి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శ్రీరాములపల్లి గ్రామ ప్రజా ప్రతినిధులు, యువకులు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఐటీ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జగిత్యాలలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల పంపిణీ సమీకృత మార్కెట్ పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి అక్టోబర్ 3న రానున్న నేపథ్యంలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల వద్ద పనులను, సమీకృత మార్కెట్ వద్ద పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట ఈఈలు సంపత్, రహమాన్, డిఈలు మీలింద్, రాజేశ్వర్, ఏఈలు పాల్గొన్నారు.

